THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ వైదిక గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

320612

శ్రీ మెట్ట గోపిట్టీలి
గ్రంథకర్త
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 213 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 6-11-1951 వెల 1 అణా, హాఫ్ 0-1-2.

కేంద్ర, పశ్చిమ రైల్వే ప్రతిష్ఠాపనల ఏర్పాటు

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో ఇజ్రేయల్‌కు స్థానం ఉండదు

అరబ్ రాజ్యాలకు పశ్చిమదేశాల హామీ: ఈజిప్టునుకలుపుకురావడానికి లెబనాన్ యత్నం

బెయిరూట్, నవంబరు 4: మధ్యప్రాచ్యరక్షణ వ్యవస్థ నెలకొల్పే విషయంలో పశ్చిమ రాజ్యాలకు, ఈజిప్టుకు అంగీకారం కుదర్చడానికి అరబ్ రాజ్యాలన్నీ సంయుక్తంగా మధ్యవర్తిత్వం నెరపాలని లెబనాన్ సలహామండలి అభ్యర్థించింది.

ఈ మండలిలో లెబనాన్ మాజీ అధ్యక్షులు, ప్రధానులు, విదేశాంగ మంత్రులు సభ్యులు మధ్యప్రాచ్య రక్షణవిషయమై పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రతిపాదనలను ఈజిప్టు నిరాకరించింది.

లెబనాన్ అధ్యక్షుడు బఖారాఎల్ ఖూరీ ఈ మండలిని సమావేశ పరిచారు. పైన వివరించిన విధంగా మధ్యవర్తిత్వం నెరపడానికి ఇతర అరబ్ రాజ్యాలతో డ్వాటు సంపాదించటానికి కృషి చేయ వలసినదిగా సమితి పారిస్ సమావేశంలో పాల్గొనే లెబనాన్ ప్రతినిధి వర్గానికి సూచించాలని ఆయన చెప్పారు. లెబనాన్ ప్రతినిధి వర్గం మంగళవారంనాడు ఇక్కడినుండి పారిస్‌కు బయలుదేరనున్నది.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, టర్కీ దేశాలు లెబనాన్‌కు ఈ క్రింద సూచించిన హామీలు ఇచ్చినట్లు విదేశాంగ మంత్రి ఛార్లస్ హేలు మండలి సమావేశంలో చెప్పారు:- (1) లెబనాన్ స్వాతంత్ర్య రక్షణకు ఆవాలుగు రాజ్యాలు హామీ ఇవ్వగలవు. (2) సమష్టి రక్షణ వ్యవస్థలో ఇజ్రేల్‌ను చేర్చుకొనడం జరుగదు. పశ్చిమ రాజ్యాలు ఇజ్రేల్‌తో విడిగా ఒప్పందాలు జరుపుకుంటాయి. అట్లాగే ఇజ్రేల్ పైన్యాలు అరబ్ రాజ్యాలలో ప్రవేశించే అవకాశం ఉండదు.

(3) ఈ పథకం యుద్ధకాలంలో మాత్రమే వర్తిస్తుంది. అయినా శాంతి కాలంలోకూడా లెబనాన్‌కు యుద్ధ పరికరాలు సరఫరా సైనిక సహాయం జరుగుతుంది. ఈజిప్టుకు అంగీకార యోగ్యమైన కొత్త ప్రతిపాదనలు చేయమని ఈ మండలి పశ్చిమ రాజ్యాలను కూడా అభ్యర్థించింది. తాటస్థ్యం వహించడంకన్న పశ్చిమ రాజ్యాలతో కలియడమే లెబనాన్‌కు శ్రేయస్కరమని ఆమండలి నిర్ణయించింది. ఈజిప్టు అంతిమంగా రక్షణ వ్యవస్థలో చేరడానికి నిరాకరించే పక్షంలో అధిక సంఖ్యాకమైన అరబ్ రాజ్యాలను లెబనాన్ అనుసరించాలని ఈమండలి ఆదేశించింది.

మధ్యప్రాచ్య రక్షణ సంధిలో చేరి నప్పటికీ ఫ్రెంచి సైన్యాలు తిరిగి లెబనాన్‌లో ప్రవేశించని ఫ్రెంచి ప్రభుత్వం లెబనాన్‌కు హామీ యిచ్చినట్లు బెయిరూట్ నుండి వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

సాదీ అరేబియా కూడా పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనలను అంగీకరించినదనీ, సిరియా, ఇరాకు, జోర్డాన్‌లు మాత్రం తమవైఖరి ఇంకా నిర్ణయించుకోలేదనీ తెలుస్తున్నది.

జోర్డాన్ ప్రధాని వైఖరి

దమాస్కస్, నవంబరు 4: మధ్యప్రాచ్యరక్షణ వ్యవస్థపై తాను సిరియా ప్రధానితో జరిపిన సంభాషణలలో నిర్ణయం లేమీ జరుగలేదని జోర్డాన్ ప్రధాని యూనిస్ అబూబక్ హుదా నేడిక్కడ ప్రకటించారు. అయితే అరబ్ రాజ్యాలు త్వరపడి ఎట్టి నిర్ణయానికి రాకూడదని ఆయన చెప్పారు.

జోర్డాన్ కూడా బ్రిటన్‌తో సంధి నిరర్థకం చేసుకొనదలుస్తున్నదా అని ప్రశ్నించగా "జోర్డాన్ - బ్రిటన్‌ల సంధి ఇరాకు, ఈజిప్టులతో సంధుల వంటిది కాదు"దని ఆయన అన్నారు. జోర్డాన్ కోరినదేమ్టాని బ్రిటిష్ సైన్యాలు జోర్డాన్‌లో ప్రవేశించడానికి వీలు లేదనీ, సూయజ్, అస్మాన్‌లలో మాత్రం బ్రిటిష్ యుద్ధ విమానాలు ఉండడానికి వీలు ఉన్నదనీ ఆయన వివరించారు.

అజ్జమ్‌పాషా-పోలిస్ ప్రతినిధి చర్చ

కైరో, నవంబరు 4: అరబ్ లీగు ప్రధాన కార్యదర్శి అజ్జంపాషా నిన్న ఇక్కడి పోలిషు చాట్టడే అఫైర్సు బారిస్టర్‌తో చర్చించారు. పోలెండు అరబ్ రాజ్యాల మధ్య వాణిజ్యం ప్రారంభించడంపైనా, సమితిలో చేరుకు వచ్చే అరబ్ రాజ్యాల సమస్యలపైనా వారు చర్చించారు.

రష్యా - పర్షియా కొత్త ఒడంబడిక

—(o)—

సరిహద్దులపైఅంగీకారం

టెహరాన్, నవంబరు 4: రష్యా, పర్షియాలమధ్య సరిహద్దు నిర్ణయంపై ఈ ఉభయ దేశాలకు అంగీకారం కుదిరినట్లు పర్షియాప్రధాని డా॥ మహమ్మద్ మొసాదిక్ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు. ఈ సందర్భంలో రష్యా పర్షియాలు జరుపుకునే ఒడంబడికపై మంగళవారంనాడు సంతకాలు జరుగుతాయని కూడా ఆయన చెప్పారు.

ఈ ప్రకటన ఇక్కడి పశ్చిమదేశాల పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది.

సరిహద్దు స్వరూపం అనిర్ణీతంగా ఉండడం చాల సంవత్సరాలుగా ఈ ఉభయదేశాలమధ్య వివాదకారణంగా ఉన్నది. ఒక ప్రత్యేకసోవియెట్ ప్రతినిధివర్గం ఒక ఏడాదిగా టెహరాన్‌లో పర్షియాప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తున్నది. నేటివరకు వారి చర్చలు సఫలం కావచ్చునని సూచనకూడా బయటపడలేదు.

రైల్వే వినియోగదారుల సలహా సంఘాల స్థాపనకు ఆలోచన

పునర్వ్యవస్థీకరణవల్ల రైల్వేరవాణా సౌకర్యాలు వృద్ధికాగలవని కేంద్రమంత్రి వివరణ

జి. ఐ. పి. లో నైజాం రైల్వే విలీనం

బొంబాయి, నవంబరు 5: "భారత దేశంలోని రైల్వేల పర్వీకరణ చాలాకాలంగా ఆలోచనలో వుంది. కాని ఈ రైల్వేలను నిర్వహిస్తున్న కంపెనీల ఆర్థిక అపేక్షలు, రాజకీయ ప్రత్యేక తత్వమూ ఈ ఆలోచనలు కార్యరూపం పొందడానికి అవరోధాలుగా ఉంటున్నవి. ఇవ్వాడు అవన్నీ తొలగిపోయినవి. ఈ రైల్వే పునర్వ్యవస్థీకరణవల్ల ఆయా ప్రాంతాల ఆర్థిక సాంఘిక అభివృద్ధికి ఎన్నెన్నో అవకాశాలు ఏర్పడతవి."అంటూ కేంద్రప్రభుత్వరైల్వేరవాణాశాఖమంత్రి శ్రీఎన్. గోపాలస్వామి అయ్యంగారు నేడిక్కడ ప్రకటించారు

పశ్చిమ, కేంద్ర రైల్వేల ప్రతిష్ఠాపనలస్థాపనా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ రైల్వే మంత్రి దేశంలోని రైల్వేలన్నింట్ని ఆరు ప్రతిష్ఠాపనలుగా పునర్వ్యవస్థీకరించడానికి నిర్ణయమైనట్లు పార్లమెంటు సభ్యులకు తెలియజేస్తున్నాడు. ఒక్కొక ప్రతిష్ఠాపనక్రింద షుమారు ఆరువేల మైళ్ళ రైలుమార్గం ఉంటుందని వీరు తెలిపారు.

నేటి సభకు బొంబాయి గవర్నరు సర్ మహారాజ్ సింగ్ అధ్యక్షత వహించారు. మధ్యప్రదేశ్ గవర్నరు మంగళదాస్ పక్వాసా కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు. అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఉత్సవం బొంబాయి విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో జరిగింది.

ఈ రెండు రైల్వేలు ఎనిమిది విడి విడి రైల్వేలవర్గీకరణవల్ల ఏర్పడినవి. దాదాపు ఏడుసూసాల క్రితం మద్రాసులో దక్షిణ రైల్వే ప్రతిష్ఠాపన జరిగింది. జి. ఐ. పి., యస్. యస్. ఆర్., సింధియా, ధోల్పూరు రైల్వేలను కలిపి కేంద్ర రైల్వేగా ఏర్పాటు చేస్తున్నారు. (ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలు మొన్నటి పత్రికలో ప్రకటింప బడినవి.)

రైల్వేమంత్రి ఈ వర్గీకరణ ప్రజాభిప్రాయాన్ని అనుసరించే జరిగిందని చెప్పి ఈమార్పువల్ల ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందు లంటూ కూడా ఏమీ ఉండవని చెప్పారు. ఆదిలోనే అదనపు పెట్టుబడి ఖర్చులకు అవసరం లేని విధంగా విలైవంతి తక్కువగా ఉద్యోగుల ఒదిలీ జరిగేటట్లుగా ఈ వర్గీకరణ చేయబడుతున్నట్లు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ వివరించారు. ఇలాంటి ఇబ్బందులు ఏమీ లేకపోవటమే గాక తక్కువ వ్యయంతో, ఎక్కువ సౌకర్యంగల, సమర్థమైన రవాణా పద్ధతి అనులుకు వస్తుందని వీరుసూచించారు" రవాణా శీఘ్రంగా జరిగితే ఎక్కువ సరకులు రవాణా అవుతవి. ఇంజన్లు, వాగన్లు, రైలు పెట్టెలు మొదలయినవి అంత ఎక్కువగా అవసరం వుండదు. కాబట్టి తక్షణం ప్రతిఫలానికి రావట్టే వాటిపై పెట్టుబడుల మొత్తాన్ని తగ్గించుకోవచ్చు. ఇలాంటి ఇతర సౌకర్యాలు ఇంకా ఎన్నో ఉన్నవి" అని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ అన్నారు. చిన్న రైల్వే లైనులను పెద్ద వాటితో చేర్చి వేయడంవల్ల చిన్నవాటికి కూడా పెద్దవాటికి ఉన్న సౌకర్యాలు లభించి అన్ని అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. రైల్వే రవాణా విషయంలో బ్రిటన్ అమెరికాల కంటె భారత దేశం ఎంతో వెనుకబడి ఉందనీ, ఈస్థితి బాగుపడాలంటే ఈ రైల్వేవర్గీకరణమే మార్గమని శ్రీ అయ్యంగార్ ప్రకటించారు.

కేంద్ర రైల్వేనుగురించి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఈ విధంగా చెప్పారు: నాలుగు రైల్వేలు కలిసి ఈ ప్రతిష్ఠాపన ఏర్పడుతున్నది. ఇందులో చేరిన జి. ఐ. పి. రైల్వే మనకు భారత దేశంలో రైలుమార్గాల నిర్మాణకాలాన్ని జ్ఞప్తికి తెస్తున్నది. 1850 అక్టోబరు 31 వ తేదీన ఈ రైల్వే నిర్మాణానికి బొంబాయిలో ప్రారంభోత్సవం జరిగింది. 1858 ఏప్రిల్‌లో ఇందులో ఒకభాగానికి ప్రారంభోత్సవం జరిగింది. నైజాంస్టేటురైల్వే 1869 లో ప్రారంభింపబడింది. మిగతా రైల్వేలన్నింటితో కలిసి ఈ కేంద్ర రైల్వే

2-వ పేజీచూడుము

వోటర్ల జాబితాల సవరణలు

ఢిల్లీ, నవంబరు 4: నికరమైన ఓటర్ల జాబితాలు ప్రకటింపబడుటకు 15 రోజులు ముందుగా ఏయే సవరణలు జాబితాలలో చేయవలెనని కోరుతూ దరఖాస్తులు పంపిస్తారో అట్టి దరఖాస్తులను పంపవలెనని ఎన్నికల కమీషనరు తెలియజేస్తున్నాడు. వోటర్లను రిజిస్టరుచేసికొనే ఆఫీసర్లందరును అట్టి దరఖాస్తులను స్వీకరించవలెనని వారికి ఉత్తరువులు జారీచేయబడెను. 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 25(బి) సెక్షనుక్రింద దాఖలు చేయబడిన దరఖాస్తులను ఎప్పుడు దాఖలు చేసినా స్వీకరించవలెనని ఉత్తరువులు జారీ చేయబడెను. కాని, వోటర్లజాబితాలలోని సవరణల కొరకైన ఈ దరఖాస్తులను వీలైనంత త్వరలో దాఖలు చేయవలెనని హెచ్చరిక చేయడమైనది.

కాశ్మీర్‌పై సమాధాన సాధనకు గ్రాహం ఇంకా ప్రయత్నించాలి

భద్రతామండలిలోబ్రిటన్,అమెరికాలజాయింట్ తీర్మానం: గురువారం చర్చ జరిగే సూచన

పారిస్, నవంబరు 4: ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో వచ్చే గురువారం కాశ్మీరుసమస్యపై చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

సమితి కాశ్మీరు మధ్యవర్తి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహమ్ సమర్పించిన నివేదికపై అమెరికా బ్రిటన్‌లు సంయుక్తంగా ప్రతిపాదించే తీర్మానాన్ని మండలి పరిశీలిస్తుంది. ఈ ఉభయ దేశాల ప్రతినిధులు మంగళవారం వాటికి తీర్మానం యుసాయిదా తయారుచేస్తారనికూడా తెలుస్తున్నది. కాశ్మీరు నిస్సైన్యీకరణం విషయంలో ఇండియా పాకిస్తాన్‌లకుఉన్న విభేదాలు తొలగించడానికి డాక్టరు గ్రాహమ్‌కు మరికొంతి వ్యవధి ఈయవలసినదని మాత్రమే ఆ తీర్మానంలో ప్రతిపాదించడం జరుగుతుంది. ఇండియా, పాకిస్తాన్‌లలో మూడుమాసాలు గడిపితిరిగి వచ్చిన తరువాత, ఆ దేశాలమధ్య విభేదాలు తొలగింపబడే అవకాశం ఉన్నదని డా॥ గ్రాహమ్ తన నివేదికలో సూచించారు. ఆ విభేదాలు తొలగించి ఇండియా, పాకిస్తాన్‌లకు అంగీకారం కుదర్చడానికి ప్రయత్నించే నిమిత్తం డా॥ గ్రాహమ్‌కు మరికొంత వ్యవధి ఇవ్వడమే అంగ్లో-అమెరికన్ తీర్మానం లక్ష్యం.

పరమాణు అస్త్రాల కంట్రోలు సమస్య

సమితికార్యాలయం, నవంబరు 4: ఆనాటికావాడు పెరిగిపోతున్న పారిస్‌లో పరమాణు అస్త్రాల కంట్రోలు సమస్య సమితి చర్చీలలో ప్రధానస్థానాన్ని ఆక్రమిస్తుందని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి వాణిజ్ వ్రాస్తున్నారు.

పర్షియాలో విద్యార్థుల సంఘర్షణలు

టెహరాన్ విశ్వవిద్యాలయం మూసివేత

టెహరాన్, నవంబరు 4: పాయుధ పోలీసులు యీ రోజున టెహరాన్ విశ్వవిద్యాలయంలో ప్రవేశించి, విశ్వవిద్యాలయ భవనాన్ని ఆక్రమించుకున్నారు. అనంతరం కమ్యూనిస్టు విద్యార్థులకు, కమ్యూనిస్టు వ్యతిరేక విద్యార్థులకు సంఘర్షణ జరిగింది. మొత్తం 9 మంది విద్యార్థులకు గాయాలు తగిలినవి. ఈ సంఘర్షణలో దాదాపు 1,000 మందివరకు పాల్గొన్నారు.

గత రాత్రికూడా ట్యూడే పార్టీ విద్యార్థులకు, కమ్యూనిస్టేతర విద్యార్థులకు తీవ్రమైన పోరాటం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించే విద్యార్థులకు కఠిన శిక్షలు విధించనుని విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ సియస్సీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

రష్యన్ "అక్టోబరు విప్లవ"స్మారకచిహ్నంగా బుధవారంనాడు ప్రదర్శనలు జరిపడానికి ట్యూడేపార్టీ నిశ్చయించినట్లు తెలుస్తున్నది. కమ్యూనిస్టు పార్టీ విధ్వంసక చర్యలు నిరోధించలేక పోయినందుకు ఇక్కడి పత్రికలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నవి.

విశ్వవిద్యాలయాన్ని పరిస్థితి చక్కపడేవరకు మూసివేశారు. ఈ చర్యను విద్యార్థులు తీవ్రంగావిరసిస్తున్నారు.

మొరాకో స్వాతంత్ర్యోద్యమం

ఫ్రెంచి రెసిడెంట్ జనరల్ గిలేమి హెచ్చరిక

రాబత్ (మొరాకో), నవంబరు 4: మంగళవారంనాడు వారిన్‌లో సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభమయ్యే సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనాలు జరపడానికి మొరాకో జాతీయవాదులు నిశ్చయించారు. మొరాకోలోని ఫ్రెంచి రెసిడెంట్ జనరల్ అగస్టిన్ గిలేమీ ఈ రోజున పై విషయాన్ని వెల్లడించారు. ఆయన ఈ రోజునే పారిస్‌నుండి ఇక్కడికి తిరిగివచ్చారు. మొరాకోలోని అతివాదులు నవంబరు 12 న కల్లోలం రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారని కూడా తనకు తెలిసినట్లు ఆయన చెప్పారు.

"ఈ పన్నులన్నిటిని భగ్నపరచడానికి తగినదర్శనలు తీసుకొనబడుతుంటుంది. వీటి పరిణామాలకు ఇష్టికాలాల్ (జాతీయవాద) పక్షమే సంపూర్ణంగా బాధ్యతవహించవలసి ఉంటుంది." అనికూడా జనరల్ గిలేమీ హెచ్చరించారు.

జనవరిలో కామన్వెల్తు దేశాల ఆర్థికమంత్రుల సమావేశం

స్టెర్లింగ్‌ప్రాంత డాలర్ కొరతపై చర్చలు

లండను, నవంబరు 4: పౌనుమారకం గల్గినటువంటి బ్రిటిషు కామన్‌వెల్తు రాజ్యాలకు డాలరు ద్రవ్య నిధులు తిన్నటవల్ల కలిగిన ఆర్థిక క్లిష్టపరిస్థితిని గూర్చి చర్చించుటకై బ్రిటిషు కామన్‌వెల్తు రాజ్యాల ఖజానా మంత్రుల సభి నొకటి లండనులో జరుపుటకు బ్రిటులలో కొత్తగా ఏర్పడిన కన్సర్వేటివు పార్టీ ప్రభుత్వవర్గం సంకల్పించింది.

దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాల ఆర్థికాభివృద్ధికై బ్రిటిషు కామన్‌వెల్తు రాజ్యాలకమిటి కొలంబో నగరంలో సమావేశమై 186 కోట్ల రిం లక్షల పౌనుల అంచనా ఖర్చుతో తియారుచేసినటువంటి, కొలంబో పథకమునకు సంబంధించినపని ఎంతవరకు జరిగిందో పరిశీలించుటకై కామన్‌వెల్తు రాజ్యాల కొలంబోపథకం తాలూకు సంప్రతింపు కమిటికి సంబంధించిన మంత్రుల సమావేశంకూడా లండనులో జరుపవలెనని బ్రిటిషు ప్రభుత్వం నిశ్చయించింది. వచ్చే సంవత్సరారంభములో యీ రెండు సభలు లండనులో జరుగగలవు.

ఖజానా మంత్రుల సభలు లండనులో జనవరి మధ్యలో జరుగగలవు.

కొలంబో పథక సంప్రతింపు కమిటీలో అమెరికా ప్రతినిధి ఒక సలహాదారుగా చేరియున్నాడు. కామన్‌వెల్తు రాజ్యాలకు సంబంధించని యితర ప్రతినిధులుకూడా యీ పథక వ్యవహారంలో పాల్గొనుచున్నారు. కామన్‌వెల్తు రాజ్యాల తాలూకు ముఖ్యమంత్రుల సమావేశములను తరచుగా జరుపుచుండగలను నిబ్రిటిషు కన్సర్వేటివు పార్టివారు ఇటివలజరిగిన పార్లమెంటు ఎన్నికల సందర్భంలో ప్రకటించిన తమ సంకల్ప ప్రణాళికలో వెల్లడించి యుండిరి. బ్రిటిష్ ప్రభుత్వపు వలసరాజ్యాల మంత్రి ఆలివరు లిటిల్టను గారుమలయా, సింగపూరు, హాంకాంగులకు వచ్చి పర్యటనం చేసివస్తారు. నవంబరు 28 వ తేదిని, లండనునుంచి సింగపూరుకు వెళ్లెగారు. ఈ పర్యటన 3 వారాలు చేస్తారు.

ఆగ్నేయాసియాకూడ సంబంధించిన వ్యవహార సమస్యలను స్వయంగా పరిశీలించి తెలిసికోవలెనని లిటిల్టనుగారు అన్నారు. మలయాలో కమ్యూనిస్టు దుర్మార్గములను అణచివేయుటకై బ్రిటిష్ ప్రభుత్వం చేయగల సహాయం అంతా చేయగలదని అన్నారు.

కడప జిల్లాబోర్డు ఉపాధ్యక్ష పదవి

కడప, నవంబరు 2: కడప జిల్లాబోర్డు సభ్యులు ప్రత్యేక సమావేశం ప్రెసిడెంటు టి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. జిల్లాబోర్డు ఉపాధ్యక్ష పదవికి, ఆర్. వెంకటసుబ్బారెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

రష్యాలో ఎలెక్ట్రానిక్స్ పరిశోధన

మాస్కో, నవంబరు 4: అణ్వస్త్రసహాయం లేకుండా కర్మాగారాలు నడపడానికి, దూరంనుండి విద్యుచ్ఛక్తి కేంద్రాలు నడపడానికి "కొత్త ఎలెక్ట్రానిక్స్" ఉపయోగించే మార్గాలను రష్యన్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారనీ, వాటిని అభివృద్ధి పరచారనీ సోవియట్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ నెస్మెయినోవ్ ప్రకటించారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఖనిజాలన్నిటిని రష్యాలో ఉత్పత్తి చేస్తున్నట్లుకూడా ఆయన ప్రకటించారు.

"ఇజ్వెస్టియా"పత్రిక ప్రచురించిన వ్యాసంలో ఆయన ఇంకా ఇలా వ్రాశారు:- "ఖాతికశాస్త్రము, పరిమాణశక్తి ఎలెక్ట్రానిక్స్, కాస్మిక్ కిరణాలవంటి విషయాలపై పరిశోధనలో ఒకగోష్ఠి ఏర్పాటు చేయబడుతుంది.

సూయజ్ ప్రాంతానికి అదనపు బ్రిటిష్ సేనలు

మరికొందరు ఈజిప్షియనుల బహిష్కరణ

కైరో, నవంబరు 5: సూయజ్ కాలువ ప్రాంతం బ్రిటిషు సైన్యాలతో నిండి, ద్వితీయ ప్రపంచసంగ్రామ కాలాన్ని తలపుకు తెస్తున్నదని పి. టి. ఐ విలేఖరి వ్రాస్తున్నాడు ఈజిప్టు వాదనను లక్ష్యం చేయకుండా అసంఖ్యాకమైన బ్రిటిషుసైన్యాలు ఆ ప్రాంతానికి పంపబడుతున్నవి.

ఇస్మాయిలియాలోని ప్రజలకు పంచిపెట్టబడిన కరపత్రాల పూర్తి పాఠాన్ని కైరో పత్రిక "అల్ జమాన్" ఈ రోజున ప్రచురించింది. వాటిలో ఈ క్రింది సూచనలు ఉన్నవి:- (1) ప్రతి ఈజిప్షియన్ పౌరుడు బ్రిటిష్ దురాక్రమణ పరులపట్ల తాను అవలంబించ వలసిన వైఖరిని నిర్ణయించుకోవాలి. (2) దేశద్రోహులు ఎవరో తెలుసుకొని, వారిని నాశనం చేయడం పౌరులవిధి. (3) ప్రత్యక్ష ప్రతిఘటనా దళాలకు, విమోచన యోధులకునికి పౌరు లందరు సంపూర్ణంగా తోడ్పడాలి. (4) ఇంధ్లీయజమానులు తమ ఇళ్ళలో కాపురమున్న విదేశీయులను వెళ్ళగొట్టాలి.

మూడవ బ్రిటిష్ ఇన్‌ఫెంట్రీ డివిజన్‌కు చెందిన దాదాపు 5,000 మంది సైనికులు ఈ రోజున విమానవాహక నౌకలు "ఇలస్ట్రియస్," "ట్రయంఫ్" లలో పోర్ట్స్‌మత్ నుండి మధ్యప్రాచ్యానికి బయలుదేరారు.

ఈరోజున రవాణా విమానాలలోను, యుద్ధ నౌకలలోను 2,000 మందికిపైగా బ్రిటిష్ సైనికులు సూయజ్ కాలువప్రాంతం చేరుకున్నారు. పోర్ట్ సెడ్ సూయజ్ రేవులనుండి ఈజిప్షియన్ పనివారు బైదొలగిన కారణం చేత కాలువలో మధ్యఉన్న బిట్టర్ లేక్ వద్ద ఆ సైనికులను తీరానికిపంపడం జరిగింది కాలువప్రాంతంలో నేడు జరిగిన సంఘర్షణలు చాలా తక్కువ.

ఇస్మాయిలియావద్దనున్న పెరపోమ్ గ్రామాన్ని ఈజిప్షియన్ పోలీసులు నేడాచేసిన సమయంలో బ్రిటిష్ దళములు ఆ గ్రామంచుట్టూ కాపలా ఉన్నారు. బ్రిటిషువారిక్రింద పని చేస్తున్న ఈజిప్షియన్ పనివారిని బెదరించిన కారణంచేత మరి ముగ్గురు ఈజిప్షియనులనుకూడా కాలువప్రాంతం నుండి బయటికి వెడలవడిపినట్లు బ్రిటిష్ సైన్యాధికారులు ప్రకటించారు. దీనితో బ్రిటిష్‌వారు ఆ ప్రాంతంనుండి బహిష్కరించిన ఈజిప్షియనులసంఖ్య 26 అయింది.

ఉద్యమం సాగించడానికి ఈజిప్షన్ 'విమోచన దళాల' సర్వసన్నద్ధత

కైరో, నవంబరు 5: ఈజిప్షన్ విమోచన దళాల సేనాధిపతి ఫెరిక్ అజిజ్ ఎల్ మస్రీపాషా, ప్రభుత్వ ఉద్యమం ప్రారంభించడానికి ప్రభుత్వ ఉత్తర్వులకోసం నిరీక్షిస్తున్నానీ, తమకుఆయుధాలు 'పుష్కలంగా' వున్నవనీ నేడు ప్రకటించాడు. ఫెరిక్ అంటె ఫ్రీడుమార్షల్ అని అర్థం.

అంగ్లో ఇరానియన్ నూనెసంస్థ ప్రతినిధి

టెహరాన్‌నుండి లండన్ ప్రయాణం

పర్షియాలోని ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థ ప్రధాన ప్రతినిధి రిఛర్డ్ సెడాక్, ఆయన సహాయోద్యోగి రాబర్ట్ స్టర్లింగు నేడిక్కడనుండి విమానంలో లండన్‌కు బయలుదేరారు. టెహరాన్ రాయబారాలు భగ్నమైన తరువాతి పర్షియాలో మిగిలిన బ్రిటిషు నూనె సంస్థ ఉద్యోగులు ఆ ఇరువురు. రిఛర్డ్ సెడాక్ ఇక్కడనుండి బయలుదేరుముందు ప్రధాని డా॥ మొసాదిక్‌కు ఒక లేఖ పంపారు. దానిలో పర్షియా ఆర్థిక శాఖామంత్రి, విదేశాంగమంత్రులు నిర్ణయం ఫలితంగా తాను పర్షియా విడిచిపోవలసి వచ్చినదని ఆయన ఆరోపించారు.

'వినోభా వద్దనుంచి యేసంగతి తెలిసేవరకూ, రాష్ట్రసత్యాగ్రహం వాయిదా వేయాలి'

పౌను మారకంరేటు తగ్గించే సూచనలు

ఢిల్లీవర్గాల వైఖరి

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

ఢిల్లీ, నవంబరు 4: పౌను మారకం విలువను తిరిగి తగ్గించే సూచనలు వున్నట్లు పారిస్‌నుంచి వార్తలు వస్తున్నవి. ఈ వదంతులను భారతప్రభుత్వం శీఘ్రంగా పరిశీలిస్తున్నది. ఏదిఏమైనప్పటికీ భారతప్రభుత్వం ఇండియా పాకిస్తాన్ రూపాయి మారకంరేటు రద్దపను మాత్రం తిరిగి లేవనీయక పోవచ్చు. పరిస్థితులను జాగ్రతగా గమనించనిదే ఢిల్లీ ఏ నిర్ణయానికీ రాదు. రూపాయి విలువను పెంచడం అవసరమనే అభిప్రాయం భారత ప్రభుత్వానికి వున్నది. బ్రిటన్ పౌను మారకం రేటును తగ్గించడానికి నిర్ణయిస్తే, ఈ సమస్యను పూర్తిగా పునఃపరిశీలించుకోడానికి భారత ప్రభుత్వానికి అవకాశం ఏర్పడుతుంది.

బ్రిటనులో పత్తిధర పెంపకం

లండన్, నవంబరు 4: పెరూలియన్, ఈజిప్షన్ పత్తిరకాల మిగతా అన్నిరకాల పత్తిధరలను బ్రిటనులో పౌను ఒకటికి పెన్నీవంతున రేపటి నుంచి పెంచారు.

గుంటూరు, నవంబరు 5: "ఆచార్య వినోబాభావే ఈ 13 వ తేదీ నాటికి ఢిల్లీ చేరుకోవచ్చు. ఆంధ్రరాష్ట్రం విషయమై, ఆయన దగ్గరనుంచి ఏదైనా వర్తమానం తెలిసేంతవరకూ రాష్ట్ర సత్యాగ్రహం ప్రారంభించకుండా వేచి ఉండవలసివస్తుంది" అని స్వామినీతారాం నిన్న యిచట పత్రికా విలేఖరులతో అన్నారు.

తన పలనా త్రోసిపుచ్చి, సత్యాగ్రహాన్ని ప్రారంభిస్తే, అది వారి స్వాంతిబ్యాతిపై చేసిన పనే అవుతుంది గాని, ఆ సత్యాగ్రహంతో తమకేమీ సంబంధం ఉండదని స్వామిజీ స్పష్టం చేశారు.

నవంబరు 11 వ తేదీ యీలోగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఏ చర్యా తీసుకోకపోయినట్లయితే, ఆ నాటి నుంచి సత్యాగ్రహం ప్రారంభించాలని రాష్ట్రస్థాపక సంఘం లోగడ తీర్మానించింది.

రాష్ట్రస్థాపక సంఘ సర్వసభ్య సమావేశ ఆదేశాన్ని (అక్టోబర్ 7 వ తేదీ తీర్మానం) యింతే పెద్దవారైనా పరిశీరసావహించవలసిందే గాని, కాదన వీల్లేదని రాష్ట్రస్థాపనసంఘ కార్యదర్శి చలపతిరావుగారన్నారు.

రాష్ట్రస్థాపక సంఘ కార్యవర్గ సమావేశం సత్యాగ్రహ సన్నాహాలను గురించి చర్చించే నిమిత్తం నవంబర్ 10 వ తేదీన ఏమూ వేశం కాబోతున్నది. (పి. టి. ఐ.)

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

ఇజ్రేల్ వైఖరిపై విదేశాంగ మంత్రి వివరణ

జుగుసలమ్, నవంబరు 4: ఇజ్రేలు జర్మికంగాను, పైనికంగాను బలపడి మధ్యప్రాచ్యారక్షణానికి తాను చేయదగిన సహాయం చేస్తుంది' అని ఇజ్రేల్ వైదేశిక శాఖమంత్రి నేడు పార్లమెంటులో చెప్పారు.

ఇజ్రేల్ విదేశాంగ విధానాన్ని గూర్చి, రక్షణమంత్రిత్వశాఖ పార్లమెంటులో చర్చ ప్రారంభిస్తూ తాతను ఇలా అన్నాడు 'ప్రాంతీయ రక్షణ రంగాలలో ఇజ్రేలు ప్రవేశించి మితము చేయబడుతున్న ఆరబ్బీ దేశాలలో శాంతి రంగంగా శాంతి లేకపోవడంవల్లను, ప్రజాస్వామ్య రక్షణలో అరబ్బీ దేశాలకు ప్రాధాన్యత లభించినందువల్లను ప్రాంతీయ రక్షణవిషయమై ఇజ్రేలు విశేష శ్రద్ధ వహిస్తున్నది. మధ్యప్రాచ్య రక్షణకు మిత్రదేశాలు చేస్తున్న సహా

ప్రకటన

మద్రాసు గవర్నమెంటు ఎల్క్ట్రికల్ డిపార్టుమెంటు మాచ్ ఖండ్ హైడ్రో ఎల్క్ట్రిక్ స్కీము ప్రకటన.

ఒరిస్సా, కోరాపుట్ జిల్లా, మాచ్ ఖండ్‌లో దిగువ ఉద్యోగులకు 15-11-51 లోగా క్రింది పంతికలవారికు చేరుటకువలె యోగ్యతా పత్రములతో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఒక ఫోర్మన్ (మోటార్ ట్రాన్సుపోర్టు) గ్రేడ్ I.

జీతం రు. 85-5-115 న్నూ ప్రొబేషన్లో అనుమతింపబడు అలవన్సులు.

అర్హతలు : ముఖ్యావసరమైన వని (1) పెట్రోలియ్ యంజినులు గాని, దానికి సమానమైన విద్యగాని. పేరొందిన ఆటో మోబైల్ రిపేరుషాపులో బాధ్యతగల ఉద్యోగము చేసివుండవలెను.

ఉండదగిన అర్హతలు : (1) మంచి ట్రాన్సుపోర్టు కంపెనీలో కనీసం రెండేళ్లపాటు అడ్మినిస్ట్రేషన్ అనుభవము కలిగివుండవలెను. (2) ఆటో మోబైల్ యింజనీరింగులో డిప్లమా. వయస్సు:25, 40సం. ల మధ్యవయస్సు.

2. ఒక మోటార్ మెకానిక్కు [గ్రేడ్.

జీతం : రు 70-3-100 న్ను

అలవెన్సులున్ను

అర్హతలు : ముఖ్యావసరమైనవి (1) పేరొందిన ఆటో మోబైల్ రిపేరు షాపులో కనీసము 10 సం. ల స్వానుభవము కలిగివుండవలెను. భారీ రవాణాబండ్లకు మేజర్ ఓవర్ హాల్సు చేయగలిగి వివిధ తియారీలబండ్ల విషయమై తెలిసివుండవలెను. (2) చదువుకొనివుండవలెను.

ఉండదగిన అర్హతలు : (1) డీసెల్ ఇంజన్ల అనుభవము (2) ట్రాన్సుపోర్టు కంపెనీల అనుభవము.

వయస్సు : 30, 40 సం. మధ్య వయస్సు కలిగివుండవలెను.

3. ముగ్గురు మోటార్ మెకానిక్కులు గ్రేడ్ II

జీతము : రు 60-2-80 న్ను

అలవెన్సులున్ను

అర్హతలు : (ముఖ్యావసరమైనవి) పేరొందిన ఆటో మోబైల్ రిపేరు షాపులో కనీసం 7 సం॥ లు మెకానికుగా స్వానుభవము కలిగి వుండవలెను. ఉండదగిన అర్హతలు : మేజర్ ఓవర్ హోల్సులోను, లోపములను కనిపెట్టుటలోను అనుభవము. (2) చదువుకొనివుండవలెను.

వయస్సు: 25, 35సం. ల మధ్యవయస్సు.

4. ముగ్గురు ఫిట్టర్లు (మోటార్ మెకానిక్ గ్రేడ్ IV)

జీతము రు 45-2-65 న్ను

అలవెన్సులున్ను

అర్హతలు : పేరొందిన ఆటో మోబైల్ రిపేరు షాపులో కనీసము 5 సం. ల స్వానుభవము కలిగివుండవలెను. తప్పనిసరిపడిన మైనరు రిపేర్లన్నియు తృప్తికరముగా చేయకలిగి వుండవలెను.

వయస్సు:20, 35 సం. ల మధ్యవయస్సు.

5. ఎలెక్ట్రిషియన్.

జీతము : రు 70-3-100 లున్ను

అలవెన్సులున్ను.

అర్హతలు : ముఖ్యావసరమైనవి : (1) పేరొందిన ఆటో మోబైల్ రిపేరు షాపులో కనీసము 10 సం ల స్వానుభవము కలిగివుండవలెను. ఆర్మేచూర్ వైండింగ్, కట్‌అవుట్ అడ్జస్టుమెంట్లు, బ్యాటరీల చార్జింగ్, పాత బ్యాటరీల రిపేరు వగైరాలతో పాటు ఎలెక్ట్రికల్ రిపేరు లన్నియు చేయగలిగి వుండవలెను. ఇగ్నిషన్ సిస్టముతో పాటు వివిధ తియారీ బండ్ల ఎలెక్ట్రికల్ సిస్టం యొక్క పూర్తిగా తెలిసివుండవలెను. (2) చదువుకొని వుండవలెను.

6. ఒక టింకరు :

జీతము రు. 70-3-100 లున్ను

అలవెన్సులున్ను.

అర్హతలు. ముఖ్యావసరమైనవి. (1) పేరొందిన ఆటో మోబైల్ రిపేరు షాపులో రెడియేటర్ రిపేరు గురించి కనీసము 5 సంవత్సరముల స్వానుభవము కలిగి వుండవలెను. రెడియేటర్లను డిస్‌మాంటల్ చేయుట, ట్యాబులను క్లీను చేయుట, రిపేరు చేయుచుండిన రెడియేటర్లు బాగా పని చేయునట్లు వాటిని తిరిగి అమర్చుట తెలిసి వుండవలెను. లోహములను అనుకూలమైన మొదలైన అన్ని పనులను చేయగలిగి వుండవలెను.

ఉండదగిన అర్హతలు :

(1) కమ్మరి పని తెలిసివుండవలెను.

(2) ట్రాన్సుపోర్టు కంపెనీ అనుభవము కలిగివుండవలెను.

వయస్సు :

30, 45 సం॥ల మధ్య వయస్సు.

అలవెన్సులు : మాచ్‌ఖండ్‌లో యివ్వబడు అలవెన్సులు.

(a) పేస్ జీతములో 20% 1-వ తరగతి స్పెషల్ జీతము.

(b) ఇవ్వబడే జీతమునకు నిర్ణయించబడు అనారోగ్య ప్రత్యేక అలవెన్సు.

(c) మొత్తమునకు డియర్ నెస్ అలవెన్సు.

అభ్యర్థులు ఒరిజినల్ యోగ్యతా పత్రములతో లేదు స్వంతం ఖర్చులతో ఇంటర్వ్యూకు వచ్చుటకు కోరి ఒప్పబడ్డును.

పైన చెప్పబడిన అభ్యర్థులు 2 నెలలవరకు ప్రొబేషనరీ పద్ధతి వుంటుంది. పనిలో ప్రవేశించుటకు వారు సిద్ధముగా నుండవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీర్, మద్రాసు హైడ్రో ఎల్క్ట్రిక్ స్కీం, మద్రాసు పోస్టు, కోరాపుట్ జిల్లా.

31-10-51. ఒరిస్సా.

గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక శు॥ అష్టమి

1951 సం॥ నవంబరు 6 మంగళవారం

సం॥ అష్టమి రా 11-36 త్రి సా 6-22

వర్జ్యం రా 10-14 ల 11-47 వు.

శు॥ నవమి నవంబరు 7 బుధవారం

సం॥ నవమి రా 10-13 వని పా 5-26 వర్జ్యం రా 12-40 ల 2-14 వు.



ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరిందన దరవదు.
యత్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము
పరమధర్మవచనము కెంపన్ (మహాభారతము)

ఖర సం॥ కార్తిక శు॥ అష్టమి

మంగళ వారం

వ్యవసాయ విద్య

గత యాభై సంవత్సరాలలో పారిశ్రామికంగా కొంతవరకు ముందంజ వేసినప్పటికీ, మనది వ్యవసాయమే ప్రధానవృత్తి గాగల దేశం. ప్రజలలో దాదాపు నూటికి 80 వంతుల మందికి వ్యవసాయమే జీవనాధారం. అయితే ఈ వృత్తి తరతరాల నుంచీ వస్తున్న సంప్రదాయాల ప్రకారం సాగుతున్నదేగాని ఆధునిక శాస్త్రీయదృక్పథంతో సాగడం లేదు. రైతు తన సేద్యవిధానంలో పాత పద్ధతులనే అంటిపెట్టుకొని వుంటాడుగాని, కొత్త పద్ధతులకు సులభంగా సమ్మతించడని రైతుమీద నెపంవేయడం పరిపాటి అయింది. దేశంలో సాధారణవ్యవసాయదారుడు పితార్జిత సంబంధమైన ఏ స్వల్ప భూవనతినో నమ్ముకొని జీవితం గడుపుతుంటాడు. కొత్త పద్ధతులను అవలంబించి, కొత్త పోకిడలతో వ్యవసాయం సాగించదమంటే, ఫలితంఏవిధంగా వుంటుందో తెలియని రైతు భయపడడం సహజం. కొత్త పద్ధతులఫలితాలను ప్రత్యక్షంగా చూసి గ్రహిస్తేనేగాని, రైతు వాటిని నమ్మి, ఆచరణలో పెట్టడు. అందుచేత అధునాతన శాస్త్రబద్ధమైన పద్ధతులలో రైతుకు సంపూర్ణ విశ్వాసం కలిగేటట్లు చూచేబాధ్యత ప్రభుత్వ వ్యవసాయ శాఖాధ్యోగులమీద వున్నది. వారు నిర్వహించవలసిన బహువిధ కర్తవ్యాలలో ఇదిఒకటి. కాని, ఈ విధ్యుక్త నిర్వహణం ఎంతవరకు కొనసాగుతున్నదన్నదే ప్రశ్న.

దేశంలో విశ్వవిద్యాలయాలు అనేక వ్యవసాయకళాశాలలను నిర్వహిస్తున్నవి. ఏటేటా వ్యవసాయశాస్త్ర పట్టభద్రులు అనేకమందితయారై, ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశిస్తున్నారు. కళాశాలలలో వీరందరూ వ్యవసాయ శాస్త్ర సిద్ధాంతాలను మాత్రమే పఠిస్తారుగాని, ఆచరణలో వ్యవసాయం ఏవిధంగా వున్నదీ వీరికి తెలియదు. మారిన గ్రహించడానికి ప్రయత్నిస్తేనా చేయరు. ప్రయత్నించవలసిన అగత్యం కూడా వుండదు ఉద్యోగాలలో ప్రవేశించిన తరాత్తి, కళాశాలలలో అభ్యసించిన శాస్త్ర సిద్ధాంతాలను సైరం మరచిపోయినా ప్రమాదంలేదు. ఈ విధంగా వ్యవసాయశాస్త్ర పిల్లవాడా, వ్యవసాయ యుద్ధవృత్తి పరిజ్ఞానం లేకుండా పోయినా ఉద్యోగానూ, పిల్లవాడుగానూ మిగిలిపోగలరు!

[illegible] విద్యాలయాలలో ప్రవేశించిన వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులు [illegible] ప్రధానంగా గ్రామీణ స్థితిగతులు లోపిస్తున్నదని పెద్దవారికి చేశారు. ప్రభుత్వం నెలకొల్పించిన ఈ సంస్కరణల ఫలితంగా ఈ 'దృక్పథం' ఎంతవరకు లభ్యమవుతుందో చూడాలి అనేటు నున విద్యావిధానంలో నే వ్యవసాయ శిక్షణకు ప్రధాన స్థానాన్ని ఇచ్చినప్పుడుగాని, నవ గ్రామైన 'గ్రామీణ దృక్పథం' సాధ్యపడదేమో!

కొన్ని ఉన్నత పాఠశాలలలో వ్యవసాయ శాస్త్రాన్ని అభిమాన పాఠ్యశాస్త్రంగా ఈ సంవత్సరారంభంలో చేశారు. దాని ఫలితాలు ఎలావున్నవో, ఎంతమంది విద్యార్థులు అభ్యసిస్తున్నారో వివరాలు తెలియవు.

వ్యవసాయ విద్యా విధానంలో ఇన్ని సంస్కరణలను తలపెట్టిన ప్రభుత్వం, వ్యవసాయ శాఖోద్యోగుల కార్యాలయాన్నీ గ్రామసీమలలో నే వుండాలనీ, వ్యవసాయ పరిస్థితులతో వారు ప్రత్యక్షసంబంధం ఏర్పాటు చేసుకోవాలనీ ఆదేశించివుంటే ప్రయోజనకరంగా వుండేది.

కేంద్ర పశ్చిమ రైల్వేలు

(1 వ పేజీ తరువాయి)

దాదాపు రెండులక్షల చదరపుమైళ్ల విస్తీర్ణం గల ప్రాంతానికి కేంద్రరైల్వే రవాణా సౌకర్యాలను కల్గిస్తుంది.

"అలాగే పశ్చిమ ప్రతిష్ఠాపన లక్షాయాభై వేల చదరపుమైళ్ల ప్రాంతానికి రాకపోకల సౌకర్యాలను కల్గిస్తుంది. ఈ క్రింది ప్రతిష్ఠాపనల ఏర్పాటు తో కొంతకాలంగా ఈ ప్రాంతంలో జరుగుతున్న పరివర్తన సంపూర్ణ మౌతున్నది.

"ఈ విధంగా క్రొత్త ప్రతిష్ఠాపనల ఏర్పాటుతో రైల్వే వ్యవహారాల్లో రైల్వేలను వినియోగించుకునే వారికి ఎక్కువప్రమేయం కల్పించడం అవసరం అని నేను భావిస్తున్నాను. వినియోగదారుల సలహాసంఘాలను ఏర్పాటు చేయాలని లోగడ దక్షిణరైల్వే ప్రారంభోత్సవ సందర్భంలో నేను చెప్పివున్నాను. ఈ విధంగా ప్రతిప్రతిష్ఠాపనకు సంబంధించి ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేయాలని, వీటన్నింటినీ చేర్చి ఒక కేంద్రసంఘం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాను. ఈవిషయమై రైల్వేబోర్డు కొన్ని ప్రతిపాదనలు తయారు చేస్తున్నది. ఇలాంటి సంఘాలు త్వరలోనే ఏర్పడగలవని ఆశిస్తున్నాను. జాతిపరమైన సంస్థలకు ఇలాంటి సంస్థల సలహాలు, విమర్శలు, అవసరం అని నా అభిప్రాయం."

నెహ్రూ, రాజేంద్రప్రసాద్ ప్రభృతుల సందేశములు

నూతన రైల్వేల ప్రతిష్ఠాపన సందర్భమున భారత ప్రభుత్వాధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాదుగారు యీ క్రిందిరీతిగా తమ సందేశమును పంపించారు.

దేశంలోని సంస్థానములను సంపుటీకరించి ఒక్క కేంద్ర ప్రభుత్వం క్రిందకు తీసికొనివచ్చినందుకు ఫలితి పర్యవసానంగా యీ రైల్వేల సంపుటీకరణ మిప్పుడు విధిగా అనివార్యంగా జరిగినది. మన రైల్వేలను తక్కువ ఖర్చుతో నిర్వహించుట సాధ్యమగును. ఈ రైల్వేలు ప్రభుత్వాయత్తమైన ప్రధాన వ్యాపారసంస్థగా మన్నవి." ఈమన రైల్వేలు జాతీయపరిశ్రమలలో కెల్ల అత్యంత సమర్థమైనవి. ప్రజలకు ఆనందదాయకములు కాగలవని విశ్వసిస్తున్నాను.

ప్రధానమంత్రి పండితనెహ్రూగారు యీ క్రింది సందేశం పంపించారు.

దక్షిణరైల్వేల ప్రతిష్ఠాపన సందర్భంలో 6 మాసాల క్రిందట నా శుభసందేశాన్ని పంపించాను. ఇప్పుడు రెండు క్రొత్త రైల్వే మండలములు ఏర్పాటు చేయబడుచున్నవి. కోటకొలది సౌఖ్యసౌకర్యములకోరకై ఉద్దేశింపబడినవి. యీ రైల్వేలు ఈ రైల్వేలలో పనిచేసే సిబ్బందీ క్షేమం కూడా యీరైల్వేలపై ఆధారపడివుంది. ప్రభుత్వం స్వయంగానిర్వహించబడ్డంతైన పరిశ్రమ యిది. ఇది దేశానికొకప్రధానరాష్ట్రి. మనము నిర్వహించవలసిన గొప్పబాధ్యత ఇది. కనుక, ప్రజలందరి సహకారంతో నే యీరైల్వేలను నిర్వహింప సాధ్యమగును. ఈ పద్ధతిలో రైల్వేసిబ్బందికి ఉద్యోగులకు అందరికీ, నా అభినందనములను అందజేయుచున్నాను.

జనరల్ రచియప్ప

బొంబాయి, నవంబరు 4: లండన్‌లో జరిగిన కామన్వెల్త్ సర్వసేనాధిపుల బృందంలో పాల్గొనిన భారత సర్వసేనాధిపతి జనరల్ కరియప్పగారు చేరు నిమిత్తం యిప్పటికే తిరిగి వచ్చారు. వైస్ కౌన్సిలర్లు వారికి పరుచిలిపైన స్వాగతం యిచ్చారు. సర్వసేనాధిపతి రేపు ఢిల్లీకి బయలుదేరి వస్తారు.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (41)

అలెన్ కాంబెల్ జాన్సన్

కొత్త అధినివేశాలపట్ల బ్రిటిష్ పత్రికల వైఖరి: జిన్నా అంటే అనుమానాలు. భారతదేశం అంటే అయిష్టత

లండన్ పత్రికల వైఖరి

లండన్, 22 అక్టోబరు, 1947, బుధవారం :

ఇక శనివారంనాడు ఢిల్లీకి బయలుదేరి పోతున్నామనగా, మౌంట్‌బాటన్‌కు చివరివారిగా ఇవ్వాళ్ల లండన్ నుంచి మరొకని వేదికను అందజేసాను. అందులో నేను లండన్ పత్రికల వైఖరినిగూర్చి వ్రాసిన అంశాలు ఈవిధంగా వున్నాయి: "కాంగ్రెస్ ఇంతవరకు బ్రిటిషువారికి వ్యతిరేకంగా పోరాటం నాగించినసంస్థ అయివుండి, ఇప్పుడు అధినివేశ ప్రభుత్వాన్ని నెలకొల్పడంతో వచ్చిన తేడా మారుతో ఫీటుపీఠికి ఫీటుపీఠి ఉక్కిరి బిక్కిరై పోతున్నది. (ఫీటుపీఠి అంటే లండన్‌లో పత్రికల కార్యాలయాలు వుండేచోటు) ఈ కొత్త పరిస్థితితో సరుకుబావడం ఈవిధంగాని ఏ పత్రికకు నిజంగా చేతకాకుండా వుంది. ఇంతో విషయ మేమిటంటే, ఇచ్చట పత్రికా సంపాదకులు చాలామంది పాకిస్తాన్ ఎప్పటికైనా బ్రిటనకు సన్నిహితంగా వుంటుందని, ఇండియా కు బ్రిటనకు మధ్య పాకిస్తాన్‌కు బ్రిటన్‌కు మధ్య అంతటి సన్నిహితసహచర్యం సాధ్యం కాక పోవచ్చునని కూడా అనుకుంటున్నారు. అయినా జిన్నా ఆలోచనలు అభిప్రాయాలు, వీరికి బాగనిపిస్తు లోచదు. ఆయనఅంటే వీరికి ఎంతో అనుమానం. మరి నెహ్రూ అంటే ఇక్కడ మంచి గౌరవంవుంది. ప్రభుత్వవర్గాలలో ఆయన అంటే విలువ వుంది. పటేల్ ఏమిటో, ఎవరో, కూడా ఇక్కడ తెలియదు.

క్రిప్సుతోను, గార్డన్ వాకర్‌తోను నోయెల్ బేకర్‌తోను నేను మాట్లాడిన సందర్భంలో, వారు హైకమిషన్ వ్యవస్థను గూర్చిన ఏర్పాట్లను గూర్చి, మా మా లు ప్రశ్నలు కొన్ని వేశారు. పత్రికల దృష్టిలో ఈ ఏర్పాట్లు ఎట్లా వుంటే బాగుంటాయో చెప్పవలసిందని అడిగారు. నా అభిప్రాయం ఏమిటో ముక్తసరిగా వారికి చెప్పాను. మౌంట్‌బాటన్ ఇండియాలో వున్నంతవరకు, ఆయన ప్రాచుర్యంచేతి, పదవిచేతి దిద్దబడిన హద్దులలో నే హైకమిషన్ పని చేస్తూ వుంటుంది. మరి ఆయన ఆ పదవిని చాలించుకొని, ఇంటికివచ్చి చేసిన అనంతరం, ప్రపంచంలో అతిముఖ్యమైన రాయబారి కార్యాలయాలలో అదిగూడా ఒక్కటి కాక తప్పదు. [illegible] నాయకులవరితోను మౌంట్‌బాటన్ అతి సన్నిహితమైన సౌహార్ద సంబంధాలను పెంచుకు వున్నారు. ఆ సంబంధాలు తెడిసి పోకుండా చూచుకోవడం బ్రిటిషువారు ఏనాటైనా మంచిదే. ఇది మన హైకమిషన్ కార్యాలయం అయివుండాలి. ఈ విషయంలో ఏదో ఒకటి త్వరలో చేయవలసి వున్నదని, ఈ మాటలు విన్న అనంతరం క్రిప్సు అన్నాడు. మీరు ఎట్లాగూ రాజుగారి కూతురు పెళ్లికి వస్తారుగాబట్టి, ఆ వచ్చినప్పుడు, ఈ విషయమై మీ అభిప్రాయాలు ఏమిటో స్వయంగా తెలుసుకోవాలని గూడా క్రిప్సు వాంఛిస్తున్నాడు.

ఇండియా రాజధాని ఇంకా ఢిల్లీయే అయివుండటం మాచి నోయెల్ బేకర్ చాలా ఆశ్చర్యం పొందుతున్నాడు. భారత ప్రభుత్వం రాజధానిని ఇంకో ప్రదేశానికి మార్చాలని ఆలోచించడం లేదా? అని నన్ను అడిగాడు. ప్రస్తుతానికి పరిపాలనా సౌలభ్యానికి అనువైన విసులుబాట్లన్నీ ఢిల్లీలో వున్నాయి; నిజమే; అయితే నేను చూచినదాన్ని బట్టి, చదివిన దాన్ని బట్టి, అది రాజధానిగా వుండటానికి రాజకీయంగాగాని, సైద్ధాంతికంగా గాని తిగిన ప్రదేశం అని నాకు అనిపించలేదు. పైగా, దేశానికి ఇప్పుడు అది ఎక్కడో మూలగా కొండలపట్టి చోటున వున్నట్టుగా గూడా వుందని నోయెల్ బేకర్ వాతో అన్నాను. దేశ విభజనను గూర్చి మాటలాడుతూ, అంతర్జాతీయ రాజకీయాలను దృష్టిలో వుంచుకొని, ఈ విభజనను సమర్థిస్తూ, తిగిన వాదాన్ని ఒకదాన్ని లేవదీయవలసిన అవసరాన్ని గూర్చి నోయెల్ బేకర్ కొన్ని మాటలు అన్నారు ఇండియా జనాభా 40 కోట్లుదిక్కుమాలిపుల్లో వున్నది గనుక నున్నూ, ఒక్క కేంద్రప్రభుత్వం ఇంతటి జనభాను పరిపాలించడం, అంతర్జాతీయ వ్యవస్థలద్వారా పని చేయించుకోవడం, సంభాలించబడటం, అసాధ్యం అవుతుందని గనుకనున్నూ ఇట్టి విభజనకు పూనుకోవలసి వచ్చిందని అంటే అందులో తిప్పేమీ కన్పించనట్టి ఆయన భావంగా కన్పిస్తున్నది. అదీ కాక బ్రిటిష్ ప్రభుత్వం ఎట్లనహయాన్ని ఇంకొకరుకు చేయదలచినా, ఇట్టి అంతర్జాతీయ వ్యవస్థల ద్వారానే చేసింది. నిజానికి ఇట్టి సూత్రాల ద్వారానే ఈ సహాయం గిట్టేగా చేయడం సాధ్యంకూడా అవుతుంది అని ఆయన నాతో అన్నాడు.

భారతదేశంలో నాకు సహాయకుడు వ్యవహారం ఏమి అనో, భవిష్యత్తు ఏమిటో చెప్పవలసిందని గార్డన్ వాకర్ కోరాడు. అధ్యక్షుడు మౌంట్‌బాటన్ తన విధుల్ని తన వైపునకు తీసికొని వచ్చేటట్లు లేకుండా కొంచెం ఎక్కువ బాధ్యతన్ను నాకు నేను బరువు వేసికొన్నాను. జిన్నా అధ్యక్షులకు విషయం లభించినందువల్ల, వారూ మహాసభకు బలం లభించింది అని చెప్పాను. అయితే, ఇచ్చట ప్రభుత్వంలో పని చేస్తున్నవాళ్లు, భారత ప్రభుత్వం పట్ల వుంగుసున్న సౌహార్దభావాన్ని ఎట్లా ప్రకటిస్తే బాగుంటుంది అని ఆయన నన్ను మరో ప్రశ్న వేశాడు. భారత ప్రభుత్వం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ గూడా, సమర్థంగా పరిపాలనా సాగిస్తున్నది. ఈపరిపాలన నేలిక అయిన విషయం ఏమీ లేదు. అదో పెద్ద బరువు. ఈవిషయాన్ని, ఆ కష్టాలను గుర్తించి, అప్పుడప్పుడు చేసే ప్రకటనలలో వీటికి తావు కల్పించడమేగాక, ఇండియా, పాకిస్తాన్ అధినివేశాలను గూర్చిన ప్రశక్తి వచ్చినప్పుడెల్లా సమదృష్టిని ప్రదర్శిస్తూ వారి ఆంతరంగిక విషయాల విషయమై తటస్థ భావంతో వున్నట్లు వ్యక్తంచేస్తూవుంటే, ఎంతో బాగుంటుందని నేను బదులు చెప్పాను.

అధినివేశ ప్రతిపత్తిగూర్చి ఈగోష్ఠుల సందర్భంలో ఎన్నో ప్రశ్నలు నన్ను వేశారు. నేను ఢిల్లీలో శంకర్ (సర్దార్ పటేల్ కార్యదర్శి) తో మాట్లాడివున్న దాన్నిబట్టి ఈవిషయం ఇంకా ఎటూ తేలలేదని నాకు అనిపించింది. ఆ విషయాన్నే నేను ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా చెప్పాను. పటేల్ సంగతి ఏమిటో చెప్పవలసిందని వీరు నన్ను గుచ్చి గుచ్చి అడిగారు. దేశ విభజన విషయంలోనూ, అధినివేశప్రతిపత్తివిషయంలోనూ, సంస్థానాధిపతుల విషయంలోనూ, కాంగ్రెస్ ఒక నిర్ణయానికి వచ్చిందంటే, అందుకు పటేల్ ఎంతో కారణమని నేను బదులు చెప్పాను. అదీకాక, కాంగ్రెస్ మహాసంస్థ అంతా ఆయనకంట్రోలులో వుంటుంది. ఆయనకుపార్టీ, దాని భవిష్యత్తు ఇవి చాలా ముఖ్యమైన విషయాలు. ఇప్పుడు కాంగ్రెస్ పూర్వంలాగా, ఏకవ్యవస్థగానవిలేయలేకపోతున్న చిహ్నాలు పొడగట్టుతున్నాయి. బ్రిటిష్‌వారిమీదపోరాటం అంటూ జరిగినంతకాలం అది సాధ్యమైంది, ఇప్పుడు కాకపడంలేదు. సంస్థానాధిపతులు కాంగ్రెస్‌కు ఎదురుతిరిగేంతకు వీలులేనట్లుగా, ఆయనవారిని సాధించాడు. ఇకహిందూమహాసభతో సంబంధాలు పెట్టుకుంటాడని, ఆర్. ఎస్. ఎస్. తో సంబంధం పెట్టుకుంటాడని కొంతమంది తెలియనివాళ్లు అంటున్నారు. అవి నేవాళ్లు తెలియనివాళ్లేఅయినా, ఆ ఆరోపణలు నిజాలు కావని బుజాలుచేయడానికైనా, కాంగ్రెస్‌లోకి ముస్లింలను చేరదీయడానికి ఆయన పూనుకున్నా పూనుకోవచ్చు అని గూడా చెప్పాను. నెహ్రూ పటేల్ల సంబంధం ఎట్లా వుంటుందో క్రిప్సు చూచాయగా వారికి తెలియజెప్పారు. ఒక రాజకీయ నాయకునికి, పార్టీని నడిపించేఉపాయకునికి, అన్నిటోట్ల ఎట్టి సంబంధాలు వుంటాయో, అట్టి సంబంధాలే నెహ్రూకున్నూ, పటేల్‌కున్నూ ఇండియాలో వున్నాయని ఆయన అన్నారు.

తిరువాతి సంభాషణలు మీ విషయమయి కొనసాగాయి. మీరు ఇంకా ఇండియాలో వుండామనుకుంటున్నారా? ఇండియా ప్రభుత్వం మిమ్మల్ని ఇంకా కొంతకాలంపాటు గవర్నర్ జనరల్‌గా వుండమని అర్థిస్తుందా? మొదలైన విషయాలను గూర్చి తెలుసుకోవాలన్న ఆర్తితను నోయెల్ బేకర్ ప్రకటించారు. వసంతకాలం వాటికి మీరు ఇంటికి తిరిగి రాదలచుకున్నట్లు స్పష్టంగా ప్రకటించే వున్నారు గనుక, ఇప్పుడు అందులో మార్పును గూర్చి ఆలోచన ఏమీ వున్నట్లు నాకు కన్పించడంలేదని నేను చెప్పాను. ఈ విషయంలో గూడా ఇండియా ప్రభుత్వం యొక్క నిర్ణయానికి గాని ఇంకా రాలేదని గూడా చెప్పివేసాను. వారు ఒక నిర్ణయానికి రావడంలేదు పరిగదా, ఈ విషయాన్ని ఎంతకాలం వాయిదా వేయడం భాధ్యం అవుతుందో, అంతకాలం దీన్ని వాయిదా వేసివుంచడానికే నిశ్చయించుకున్నట్లు నాకు తెలుస్తున్నదని చెప్పాను.

జగ్గయ్యపేట నియోజకవర్గం

కాళేశ్వరరావుగారి అభ్యర్థిత్వం ఉపసంహరణ

విజయవాడ, నవంబరు 5: వృద్ధాప్యంవల్ల అనారోగ్య కారణాలవల్ల జగ్గయ్యపేట నియోజక వర్గంనుంచి, మద్రాసు శాసనసభకు తాము పోటీ చేయడం సాధ్యం గాదని, తిమ్మిరెడ్డిపేటి కౌన్సిలర్ అభ్యర్థిగా ఎంచుండిని అయ్యదేవర కాళేశ్వరరావుగారు, కాంగ్రెసు అభ్యర్థులైన నెహ్రూకి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులైన సంజీవ రెడ్డిగారికి తంతి యిచ్చారు.

కాళేశ్వరరావుగారు జగ్గయ్యపేట నియోజక వర్గంలో తిమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించు కొన్నారు. ఇంకే నియోజక వర్గానికైనా ఎంచుండిని, పార్లమెంటరీ బోర్డుకు విజ్ఞప్తిచేశారు.

(స్వ. వి.)

కృష్ణాజిల్లా ఉద్యోగులకు ఎన్నికల శిక్షణ

మచిలీపట్నం, నవంబరు 5: కృష్ణాజిల్లాలో ఎన్నికల కార్యక్రమాలాన్ని నిర్వహించవున్న ఉద్యోగులను, గత శనివారంనాడు జిల్లా కలెక్టరు సమావేశపరచి, ఎన్నికల నిర్వహణ విధానాన్ని వివరించారు సమావేశానికి 70 మంది ఉద్యోగులుహాజరైనారు. ఎన్నికలను ఉద్యోగులెలా నిర్వహించాలిందీ, పోలింగుబూత్తులో ప్రవేశించినదాది, బాలెట్ పెట్టెవద్దకు వెళ్ళేదాకా, ఓటర్లు చేయవలసిన పనులేమి, కలెక్టరుగారు విశదపరచి సవిస్తరముగా సమాసా ఎన్నికలను జరిపించారు.

(పి. టి. ఐ.)

కట్టూ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, నవంబరు 5: కేంద్ర మంత్రిగా డా॥ కె. ఎన్. కట్టూగారు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. కట్టూగారు హోం శాఖా మంత్రిగానూ, వ్యాయశాఖా మంత్రిగానూ పనిచేస్తారు.

"దేశాన్ని స్వయం సమృద్ధంచేయ కంకణం కట్టు కొన్న కాంగ్రెస్‌నే గెలిపించండి"

'ఇతరపార్టీల శుష్కవాగ్దానాలకు మోసపోవద్దు:' చిత్తూరుజిల్లా ఓటర్లకు వెంకట్రావుగారి విజ్ఞప్తి

(మా ప్రత్యేక విలేఖరి)

చిత్తూరు, నవంబరు4: ఆరోగ్యమంత్రి కళా వెంకట్రావుగారు ఇవ్వాళ సాయంత్రం చిత్తూరుజిల్లాబోర్డు హైస్కూలు ఆవరణలో బహిరంగసభలో ఉపన్యసిస్తూ దేశంలో శాంతి భద్రతలువుండి దేశం ప్రపంచరాజ్యాలలో ప్రతిష్ఠతోవుండాలంటే నెహ్రూనాయకత్వమున వున్న కాంగ్రెసును బలపర్చి కాంగ్రెసు చిహ్నమైన "కాడికి కట్టిన ఎద్దులకు" ఓటు ఇవ్వాలని చిత్తూరుజిల్లా ఓటర్లకు విజ్ఞప్తిచేశారు.

సభకు శ్రీ యం. అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కే. వరదాచారిగారు మంత్రిగారికి స్వాగతమిచ్చి సభికులకు పరిచయం చేశారు.

శ్రీ యం. అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ కాంగ్రెసు దేశానికి ఎట్లా ఏపరిస్థితులలో స్వాతంత్ర్యం సంపాదించిందీ వివరించి ప్రస్తుతంవున్న పరిస్థితులలో ఎవరు వచ్చినా కాంగ్రెసుకు మించి చేసేది ఏమీ లేదనియు ప్రజలు దేశం సౌభాగ్యవంతంగా వుండాలంటే కాంగ్రెసుకే ఓటు ఇవ్వాలని అర్థించారు.

తిరువాతి శ్రీ కళా వెంకటరావుగారు మాట్లాడుతూ ఇలా చెప్పారు: శ్రీ అనంతశయనంగారు దేశంలోని పరిస్థితులను సవిస్తరంగా తెలియజేశారు. దేశం స్వతంత్రమై 4 ఏళ్లు మాత్రం అయింది. కోరుకొని ప్రజాస్వామిక రాజ్యాంగమును రచించుకున్నాము. దానికి అనుగుణముగా వ్యవహరించుకోవాలి. నూతన రాజ్యాంగం క్రింద పథకాలు అందరికీ ఓటు లభించింది. ఇరవై దేశాలలో మన ఓటర్లంతా జనాభాలేదు. వీరందరితో జనవరినుండి జరుగవలసివుంది. ఇంతవరకు జరిగిన ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడావుంది. అప్పట్లో ఎన్నికలు బ్రిటిషు ప్రభుత్వం వుండాలా అక్కరలేదా అనే ప్రాతిపదికపై జరిగాయి. స్వరాజ్యం వచ్చిన తరువాత ఇవే మొదటి ఎన్నికలు. కాంగ్రెసే ఎల్లకాలం రాజ్యం చేయాలనుకుంటే రాజ్యాంగం ఇట్లా వుండేది కాదు. మనము కోరుకొని ఒక పద్ధతిని నిర్ణయించుకున్నాం. దాని ప్రకారం ఎన్నికలు జరుగుతూవోవాలి. ఎన్నికలు వచ్చేప్పటికి అనేక రాజకీయ పార్టీలు వుంటాయి. వుండాల్సిందే. ఇంగ్లండులో చూడండి. లేబరుపార్టీ పోయి కన్సర్వేటివు పార్టీ అధికారంలోకి వచ్చింది. అంతమాత్రం చేత అట్లే దేశం పోలేదు. కాంగ్రెసుకంటే అభ్యుదయ కార్యక్రమంతో ఏదైనా పార్టీ వస్తే మంచిదే. కాంగ్రెసు తప్పనుంటుంది. ఇవేవల కొందరు కాంగ్రెసుమండి విడిపోవటం ఒకటే రెండు, రెండు మూడు పార్టీలు అవటం మీకు తెలిసియే వుంటుంది. రాజకీయ పక్షాలకు స్థిరమైన కార్యక్రమం వుండాలి. ఖచ్చితమైన ఆదర్శాలు వుండాలి. కాంగ్రెసులోనివారు పాపులు గనుక వారలు తురవటం లేదని ఒకరు కరపత్రం వేశారట. కరపత్రం వేసిన వారిలో ఒకరు ఇటీవల వరకు కాంగ్రెసులోవున్నవారే. వారు వుండటం వల్ల నే వర్షములు రాలేదేమోఎవరు చెప్పగలరు. రాజకీయ పక్షాలు విభిన్

బెంగాల్ నాగపూర్ రైల్వే

6-11-1951 నుండి రాకపోకల వేళలలో మార్పులు

* హౌరా, మద్రాసులమధ్య మూడవ తరగతి ప్రయాణీకులకు ప్రతిదినం జనతా ఎక్స్‌ప్రెస్

* ఖరగ్‌పూర్, భద్రక్‌లమధ్యను, కుర్దారోడ్డు, వాల్తేరులమధ్యమ అన్నితరగతుల ప్రయాణీకులకు అదనపు ప్యాశెంజరు బండ్లు.

బెంగాల్ నాగపూర్ రైల్వేమీద 6-11-1951 నుండి రైళ్ల రాక పోకలలో మార్పులు చేయబడును.

ముఖ్యమైన మార్పులు దిగువ తెలుపబడినవి :—

జనతా ఎక్స్‌ప్రెస్

మూడవ తరగతి ప్రయాణీకుల సౌకర్యముకొరకు మాత్రమే ఒక త్రూ జనతా ఎక్స్‌ప్రెస్ బండి ముఖ్యమైన స్టేషన్లవద్ద ఆగుచు వాల్తేరుమీదుగా హౌరా - మద్రాసుల మధ్య నడుచును.

10 అప్ జనతా ఎక్స్‌ప్రెస్ హౌరా నుండి రా 10-00. వాల్తేరు రా సా. 6-0

9 డౌన్ డిటో వాల్తేరు నుండి ఉ 9.30 హౌరా రా ఉ. 10-10

ఈ సర్వీసు ప్రస్తుతమున్న 10 అప్, 9 డౌన్ హౌరా- మద్రాసు ప్యాశెంజరు బండ్లకు బదులుగా జరుగును.

అదనపు బండ్లు

ఖరగ్‌పూర్ భద్రక్‌ల మధ్య అదనముగ ఒక బండి ఏర్పాటుచేయబడును. ఖుర్దారోడు-బరంపురం పటేల్ వాల్తేరువరకు పొడిగింపబడును. ఈ బండ్లు దిగువ రాకపోకల వేళలకు నడుచును:-

174 అప్ ప్యా. ఖరగ్‌పూర్ నుం. సా. 8-15 భద్రక్ రా రా. 8-35
178 డౌన్ డిటో భద్రక్ నుం. ఉ. 5-50 ఖరగ్‌పూర్ రా ఉ. 11-10
186 అప్ డిటో ఖుర్దారోడు నుం. ఉ. 9-25 వాల్తేరు రా రా. 12- 5
187 డౌన్ డిటో వాల్తేరు నుం. ఉ. 4-50 ఖుర్దారోడ్డు రా రా. 7-48

మెయిల్ బండ్లు

2 అప్ బొంబాయి మెయిల్ హౌరా నుం. రా 7-30 నాగపూరు రా. సా 4-15
1 డౌన్ డిటో నాగపూర్ నుం.ఉ. 8-55 హౌరా రా. ఉ. 7-40
4 అప్ మద్రాసుమెయిల్ హౌరా నుం. సా. 4-40 వాల్తేరు రా. ఉ. 10-15
3 డౌన్ డిటో వాల్తేరు నుం. సా. 4-10 హౌరా రా. ఉ. 10-55

ఎక్స్‌ప్రెస్ బండ్లు

8 అప్ పూరీ ఎక్స్‌ప్రెస్ హౌరా నుం. రా. 8-50 పూరీ రా ఉ. 8-0
7 డౌన్ డిటో పూరీ నుం. రా. 7-0 హౌరా రా ఉ.6-40
84 అప్ హౌరా రాంచి హౌరా నుం. రా.9-50 బర్కాకానా రా ఉ. 8-30
హజారిబాగ్ ఎక్స్‌ప్రెస్
83 డౌన్ డిటో బర్కాకానా నుం. సా. 6-15 హౌరా రా ఉ. 6-10

లోకల్ సబర్బన్ బండ్ల పొడిగింపు

నం. 29 డౌన్ డ్యూల్టి-హౌరా లోకల్ బగ్‌వాన్ నుండి బయలు దేరును.
నం. 51 డౌన్ మచాడా-హౌరా లోకల్ పాంచ్‌కూరానుండి బయలు దేరును.
నం. 99 డౌన్ డ్యూల్టి-హౌరా లోకల్ మచాడానుండి బయలు దేరును.
నం. 100 అప్ డ్యూల్టి-లోకల్ మచాడావరకు పొడిగింపబడును.
నం. 34 అప్ మచాడా లోకల్ పాంచ్‌కూరావరకు పొడిగింపబడును.

తనిఖీలు వుంచబడినవి

నం. 178 డౌన్, 174 అప్ బండ్లు ఖరగ్‌పూర్ వద్ద వరుసగ నం.16 అప్ నం 15 డౌన్ గోమో ప్యాశెంజర్లతో కనెక్షను కలిగియుండును.

నం. 187 డౌన్ వాల్తేరు- ఖుర్దారోడ్డు ప్యాశెంజరు విజయనగరం వద్ద నం. 104 అప్ రాయపూరు విశాఖపట్టణం పాస్ ప్యాశెంజరుతో కనెక్షను కలిగివుండి- ఖుర్దారోడ్డువద్ద యిప్పటివలె 7 డౌన్ ఎక్స్‌ప్రెస్‌తో కనెక్షను కలిగి వుండును.

నం. 188 అప్ ఖుర్దారోడ్డు-వాల్తేరు ప్యాశెంజరు ఖుర్దారోడ్డువద్ద నం. 14 అప్ రత్నేర్ ప్యాశెంజరు, 10 అప్ జనతా ఎక్స్‌ప్రెస్సులతో కనెక్షను కలిగి వుండును

నోటు- 58 అప్ అజ్రా- చక్రధర్‌పూర్ ప్యాశెంజరు, నం. 13 డౌన్ నాగపూరు హౌరాప్యాశెంజరులమధ్య నీని వద్దనున్న కనెక్షను ఎత్తివేయబడును.

హాల్టులు ఏర్పాటుచేయబడినవి

నం. 10 అప్, 9 డౌన్ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లు బారియ, ఖరగ్‌పూర్, కొంటాయ్‌గోడ్డు, జాలేశ్వర్. రూప్సా,బలాసోర్, పోఖో, భద్రక్, పెటారాని రోడ్డు, జైపూర్ కియాంజార్ రోడ్డు, జెజాపూర్, మారిదాస పూర్, కెండ్రపారా రోడ్డు కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్డు, బాలుగాన్, చత్రిపురం, బరంపురం (గంజాం), ఇచ్చాపురం (గంజాం), సాంపేట, పలాసా కాపడ, తిలారు, శ్రీకాకుళం రోడ్డు, చీపురుపల్లి, విజయనగరం, పార్వతీపురం, సింహాచలం స్టేషన్లలో, నం 178 డౌన్, 188 అప్‌లు ఖుర్దా రోడ్డు వాల్తేరుల మధ్య అన్ని స్టేషన్లలోను ఆగును.

అదనపు హాల్టులు

64 అప్ అసన్‌సాల్-పురూలియా—రాంచి-హౌరా ఎక్స్‌ప్రెస్-బర్లాంగ్ పి. హెచ్.
6 అప్ పూరి పాట్నా—మిన్నపూర్ పైలట్ ట్రైయిను- సంత్రగాచి.
83 డౌన్ హజారీబాగ్ లోకల్ — రాంగఢ్, మారిగాం, కింగ్రెయిల్, 28 అప్ హౌరా/ అజాదా, సల్‌పూర్, సెంగెయిల్, బిర్‌సిబ్‌పూర్.
100 అప్ మచాడా—హౌరా లోకల్ సంత్రగాచి.

వేయబడిన హాల్టులు

87 డౌన్ మచాడా-హౌరా లోకల్ కుల్ గాచియా
ఎత్తివేయబడిన హాల్టులు
69 డౌన్ పైలట్ పూర్-నాగపూర్ ప్యాశెంజరు పముప్పర పి. హెచ్.
87 మర్కాహండి ఉదమం పి హెచ్., ఉ మేరియా-ఇప్సా పి. హెచ్.

రద్దుచేయబడిన బండ్లు

10 అప్, 9 డౌన్ మద్రాసు - హౌరా ప్యాశెంజరు బండ్లు.
305 డౌన్ నాగపూర్ - కంప్టీ లోకల్.
వం 37 డౌన్ మచాడా - హౌరా లోకల్ ఆదివారములలోను పబ్లిక్ సెలవు దినములలోను నడవగు
50 అప్ పాంచ్‌కూర లోకల్ మచాడావద్ద ఆగిపోవును.

కొత్తరాకపోక వేళలకు నడచుట

సవరణచేయబడిన టైమింగులు, 6-11-1951 తేదీన ఆయా స్టేషనుండి బయలుదేరు బండ్లు కొత్త వేళలకు బయలుదేరుటతో అమలులోనికి వచ్చును.

6-11-51 తేదీన హౌరా నుండి మద్రాసు మండి బయలుదేరు నం 10 అప్, 9 డౌన్ హౌరా - మద్రాసు ప్యాశెంజరుబండ్లు ప్యాశెంజరు బండ్లవలెనె ప్రయాణము సాగించును.

సవరణ చేయబడిన టైంటేబిల్సు ముఖ్యమైన స్టేషనవద్దను, రైల్వే బుక్ స్టాల్సులోను త్వరలో అమ్మకమునకు దొరకును.

ట్రాన్సు పోర్టేషన్ మేనేజరు

రాజోలు నియోజక వర్గంలో ప్రచారం

మొత్తం అయిదు పార్టీల అభ్యర్థుల పోటీ

రాజోలు, నవంబరు 3: ఈ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ఈ క్రింది అయిదు పార్టీలవారు ఆయా అభ్యర్థులను నిర్ణయించినట్లు ఇప్పుడు రూఢిగా తెలుస్తున్నది.

కాంగ్రెస్: శ్రీ ముప్పర్తి వెంకటరత్నం, బోయిభీమన్న (రిజర్వుడ్) గార్లు.

ప్రజాపార్టీ: శ్రీ ఆకుల బుచ్చిన్నాయి; పాముల వెంకటరత్నం (రిజర్వుడ్) గార్లు.

సోషలిస్టు: శ్రీ సాకా సత్యం,(రిజర్వుడ్)

కమ్యూనిస్టు: శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, గంజి నాగేశ్వరరావు (రిజర్వుడ్) గార్లు.

షె. కా. ఫెడరేషన్: శ్రీ బద్దిప్రకాశరావు (రిజర్వుడ్) జనరల్ పోటీ లేదు.

వివిధ పార్టీల ఎన్నికల ప్రచారం అప్పుడే తీవ్రరూపం దాల్చినది. పది నుండి చేరిన ప్రతిచోటా ఎన్నికల పరించిన వాగ్వాదాలు తప్పితే మరొక సమస్య సూర్చి ప్రస్తావనలేవు వుండడంలేదు. కాంగ్రెసుపార్టీ యాజమాన్యాన బహిరంగ సభలు జరుగకపోయినా అభ్యర్థులిద్దరూ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షునితో కలసి వివిధ గ్రామాల పెద్దలనూ కలసి స్థానిక పరిస్థితులను ఆకళింపు చేసుకొంటూ వస్తున్నారు. సోషలిస్టులు గత వాల్గురోజులనుండీ యింటింటా తిరిగి ఎన్నికల ప్రణాళిక పత్రాలను పంచి పెడుతూ ప్రచారం సాగిస్తున్నారు. ప్రజాపార్టీవారు మాత్రం ఒక్క రాజోలులో మినహాయిస్తే గ్రామ ప్రాంతాల్లో ప్రచారం ప్రారంభించినట్లు లేదు.

గత 26 వ తేదీనుండి తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు ప్రతినిధుల సమావేశం ఈ తాలూకా అంతర్వేది పాలెంలో జరిగి, 30 వ తేదీన మల్కిపురం మార్కెట్టువద్ద జరిగిన బహిరంగ సభతో సమాప్తి చెందింది. ప్రతినిధుల సమావేశానికి ప్రతికూ ప్రతినిధుల ప్రవేశం నిరాకరించారు. సమావేశ నిర్ణయాలు కూడా తెలుపుటకు అంగీకరించకపోవడంవల్ల సమావేశ వివరాలు తెలియరావడం లేదు. గత 30 వ జరిగిన బహిరంగసభలో మాత్రం పంజాబు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రామ్ కిషన్ చంద్రగారు మాటాడుతూ కమ్యూనిస్టు అభ్యర్థులనే బలపర్చాలని ప్రసంగించారు.

కమ్యూనిస్టు పార్టీ

పల్లపల్లి

ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఆ ప్రదేశంలో పర్యటిస్తున్న కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ఎ. కె. గోపాలన్ గారు గత 31 సాయంకాలం యిక్కడ పుప్పన్యసించారు. దివితాలూకాంటి జమీందారీ ప్రాంతంలో ప్రజల సమస్యలను, వివరించి, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ప్రజాసామాన్యానికి ఉపయోగపడదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీవారు యింటింటికీ, మనిషీ మనిషివద్దకూ వెళ్ళి ఓటు అర్థించాలన్నారు. సభకు దండ్ర రామలింగయ్యగారు అధ్యక్షతి వహించారు.

బందరు

మొట్టమొదటి ఎన్నికల ప్రచారసభ కమ్యూనిస్టు పార్టీవారు గత 26 న మునిసిపల్ పార్కులో జరిపారు. గుంటూరు బాపనయ్యగారు పుప్పన్యసిస్తూ దివితాలూకా నియోజకవర్గంలో తమపార్టీ పోటీచేయటం తప్పదన్నారు.

పామర్రు

ఇక్కడ యీ 1 న జరిగిన సభలో ఎ. కె. గోపాలన్ గారిని జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు కడియాలగోపాలరావుగారిని యలమంచిలి బాలకోటయ్యగారు సభికులకుపరిచయంచేశారు. బాపనయ్యగారు అధ్యక్షతి వహించారు. ఆంధ్రరాష్ట్రం కావాలంటే కమ్యూనిస్టుపార్టీకే ఓటి మ్మని గోపాలన్ గారు ప్రజలకు చెప్పారు.

నెల్లూరు

పి. ఆర్ కాలేజి మైదానంలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బసవారెడ్డి శంకరరెడ్డిగారి అధ్యక్షతిను జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ హింసామార్గాన్ని విరమిస్తున్నామని తమ పార్టీవారు ప్రకటించివున్నా, ప్రభుత్వం పార్టీవారిపైపున్న ఆంక్షలను తొలగించక పోవటాన్ని వివరించారు. ఇట్టిసమయంలో పరిస్థితులు నిమిత్తి అందుకు బాధ్యతప్రభుత్వమే వహించవలసి వుంటుందని అన్నారు.

కిడివ

గత 28 వ తేదీ రాత్రి ఆలస్యంగా ఎ. కె. గోపాలన్ గారు యిక్కడకు చేరారు. అప్పటివరకు వేచి వున్న సభికులను వుద్దేశించి ఆయన చేసిన ప్రసంగంలో కాంగ్రెసు ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి లోబడిందని అన్నారు. జాతీయాదాయం పంచానికి సగం ఒక్క రక్షణ పద్దు క్రింద వెచ్చించటం మంచిదా కాదా అని ప్రశ్నించారు. శాసనసభ్యులను పనివులనుండీ తొలగించే అధికారం తమపార్టీ ఓటర్లకు కల్పిస్తుందని చెప్పారు. ఒకరడిగిన ప్రశ్నకు వుద్రేకం తెచ్చుకొని తమ పార్టీయే నిజంగా అహింసావిధానాన్ని అనుసరించే పార్టీ అనీ, నేటి ప్రభుత్వం జరుగుతున్న దారుణకాండలకు తలొగ్గి వుండలేక హింసావిధానాలనుస్వీకరింపవలసి వచ్చిందనీ ఘర్జించారు.

ప్రొద్దుటూరు

ప్రజాస్వామిక పార్టీలన్నీ పరస్పరం సహకరించి పనిచేస్తే, కాంగ్రెసును ఓడిస్తే కార్మిక, కర్షక మధ్యతరగతి వర్గాల శ్రేయస్సు సాధించే ప్రజాస్వామిక రాజ్యం ఏర్పడుతుందని ఎ. కె. గోపాలన్ గారు గత 29 న వై. ఈశ్వరరెడ్డిగారి అధ్యక్షతిను జరిగిన బహిరంగసభలో అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి అధికారంవస్తే వారేమి చేసేది వివరించి చెప్పారు. సోషలిస్టు పార్టీ అటూ యిటూ కాని పంథాను విమర్శించారు.

అనంతపురం

ముత్యాలప్పగారి అధ్యక్షతనను యిక్కడ గత 25 వ బహిరంగ సభలో పుపన్యసిస్తూ, కాలుగెండ్లు పరిపాలన కాలం కాంగ్రెసు సాధించింది ఏమీ లేదని ఎ. కె. గోపాలన్ గారు విమర్శించారు. ఎన్నికలలో ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించే పార్టీకే ఓటు యివ్వాలని హెచ్చరించారు.

ఒంగోలు

ఈ 26 వ కొంగర జోటయ్యగారి అధ్యక్షతిను జరిగిన బహిరంగసభలో పీసుపాటి వీరరాఘవస్వామి, ఆర్. ఆల్. నరసింహారావు, మూనవాచారి గార్లు కాంగ్రెసు ప్రభుత్వాన్ని విమర్శించి కమ్యూనిస్టుపార్టీ ల క్ష్యాలను వివరించారు.

మంగళగిరి

పూరి సుబ్బారావుగారి అధ్యక్షతిను గత 29 న జరిగిన కమ్యూనిస్టు ప్రచారసభలో తిమ్మెన పోతిరాజు గారు ప్రసంగిస్తూ తమపార్టీ అభ్యర్థికి గానీ, తమపార్టీ బలపర్చిన అభ్యర్థికి గానీ ఓటిమ్మని కోరారు.

నగరంలో కమ్యూనిస్టు పబ్లిక ప్రచారం

మద్రాసు, నవంబరు 5: ప్రజా విప్లవాన్ని జయప్రదంగా సాగించి నిజమైన ప్రజాప్రభుత్వాన్ని స్థాపించే శక్తులనే ప్రజలు బలపరచాలి. అని శ్రీమతి అరుణా అసఫాలీ నిన్న సాయంత్రం మద్రాసు తిరువళిక్కేణి బీచిలో కమ్యూనిస్టుపార్టీ పోషిస్తున్న వామపక్షాల అధ్వర్యాన జరిగిన సభలో మాట్లాడుతూ చెప్పారు. వి. చక్రయ్య పెట్టిగారు అధ్యక్షతి వహించారు. హరీంద్ర సాధికారోపాధ్యాయగారు మాట్లాడుతూ గత నాల్గేండ్లలో కాంగ్రెసు సాధించలేనిదాన్ని రెండేండ్లలో కమ్యూనిస్టులు సాధించింది చెప్పారు.

శ్రీమతి అరుణా అసఫాలీ ఇల్లా చెప్పారు: "ఇంకా దేశంలో దారిద్ర్యం విలయతాండవం చేస్తోంది. కాంగ్రెసు ప్రజలను ద్రోహంచేసింది. ధనవ్యామోహులనే అనురాగంతో కాంగ్రెసు ఇష్టపడింది. పరిశ్రమలను నెలకొల్పలేక పోయింది. తుదకు ప్రజలు నిస్పృహులై విప్లవకారులయ్యే ప్రచారం ఉంది. సోషలిస్టులూ కాంగ్రెసువారి మార్గాన్నే అనుసరిస్తున్నారు. అందువల్ల నే సోషలిస్టుపార్టీ కొందరు వదలివచ్చింది. ప్రజలకు విమోచన ఇచ్చే భారం ఇక కమ్యూనిస్టుపార్టీపై పడింది. దేశంలో ఈ ఉద్యమం విజృంభించాలి. కార్మికులు ఇందుకు తోడ్పడాలి."

ఉదయం తిరువత్తియూరు మధురాంతకమేటరులో జరిగిన వామపక్ష ఐక్యరంగసభలో కార్మికులను కాంగ్రెసు కూడగట్టలేక పోయిందని శ్రీమతి అరుణ చెప్పింది.

'శ్రీకాకుళంలో రేషనింగు ఎత్తివేయాలి'

శ్రీకాకుళం, అక్టోబరు 25: ఆహార శాఖ డిప్యూటీ కమిషనరు ఎస్. కె. సుబాక్ గారు నిన్న నిక్కడకు వచ్చి సందర్భంలో స్థానిక వర్తకా వితరణలు యీ జిల్లాలలో రేషనింగు ఎత్తివేయటం మంచిదని సూచించారు. పట్టణాలలో మాత్రమే 6 ఔన్సుల ఎర్రబియ్యం యివ్వటంకంటే రేషనింగ్ ఎత్తివేయటం మంచిదనీ, గడచిన 6 సంవత్సరాల కంటే యీసారి మెట్టమీగా పంటల పరిస్థితి చాలా ఆశాజనకంగా వున్న కారణం చేతనూ, బరిస్సా పరిహద్దు గ్రామాలకు బియ్యము ధాన్యాయూ విరివిగా వస్తున్నందువలనూ పై విధాన పట్టణాలలో సహితం రేషనింగ్ అమలుజరిపటం అనవసరమనీ చెప్పారు. ఈ జిల్లాలో ఆహారధాన్య నీకరణ అమలుజరిపే పక్షంలో డిశెంబరు నుంచి తత్సంబంధ నిబ్బందిని ఏర్పరచి జిల్లాకు దొంగ రవాణాలు కాకుండా చూడాలని అన్నారు. పై విధాది రేషనింగు తొలగించే విషయం ఆలోచించవలసనీ, 12 ఔన్సుల రేషన్ యివ్వటమన్నది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమని సుబాన్ సాహెబు చెప్పారు. (స్వ. వి.)

శ్రీకాకుళం పురపాలక సంఘ సమావేశం

శ్రీకాకుళం, అక్టోబరు 25: పురపాలక సంఘ సభ్యులు నిన్న చైర్మన్ డా॥ గ్రే వేడి వెంకట్రావు నాయుడు గారి అధ్యక్షతిను సమావేశమై మునిసిపల్ పబ్లిక్ లైబ్రరికి రు. 300/- గ్రాంటు మంజూరు చేశారు. అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా యీయవలసిందని కోరుతూ ఒక తీర్మానం చేశారు. మునిసిపల్ ఉద్యోగులకు రిజర్వు స్కీములు జనవరి 1947 నుంచి ఏప్రిల్ 48 వరకు కూడా సిఫారసు చేస్తూ, వారికి యివ్వవలసిన రు. 7200/-లకు అంగీకరించమని ప్రభుత్వాన్ని కోరారు. (స్వ. వి.)

కృష్ణాజిల్లా పాముల బుడబుక్కలసభ

నివేశనస్థలాలిప్పించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 2: కృష్ణాజిల్లా పాములు,బుడబుక్కలజాతిప్రథమ మహాసభ, మొన్న 30 వ తేదీ, ఇచటి రామమోహన లైబ్రరీ హాలులో ఆంధ్రరాష్ట్ర వడియారాజుల సేవాసంఘఅధ్యక్షుడు శ్రీ పేముల జేమ్సు గోపాలం అధ్యక్షతిన జరిగినది. డా॥ టి. వి. యస్. చలపతిరావుగారు సభను ప్రారంభించారు. "పాముల బుడబుక్కల జాతివారు నేడు నిరుపేదలు. వీరికష్టాలను తొలగించేందుకు ఏమీ చేయలేకపోయినా కనీసం నివేశన స్థలాలైనా యిప్పించాలి. 1927 మునిసిపల్ చట్టం ప్రకారం విజయవాడ లోక్ రు వ సెంబరు (గంగాధరపేట)లో ప్రతి కుటుంబానికి 250 గజ మునిసిపాలిటీ ఖర్చుతో కొనియిచ్చేలాగున ఒక ప్రణాళికతయారుచేసి యీమునిసిపాలిటీ, ప్రభుత్వానికి పంపింది. ఇంతవరకూ ఏ సమాధానమురాలేదు. ప్రభుత్వం ఒప్పుకొంటే మున్సిపాలిటీవారుస్వంతఖర్చుతో,నివేశస్థలాలను కొనియిచ్చుటకు సిద్ధంగా ఉన్నది" అని చలపతిరావుగారు అన్నారు.

వేముల కూర్మయ్యగారు, పి.ఎస్. చంద్రరావు, యల్. వెంకటేశ్వర్లు, దేవరకొండ హనుమంతరావు, కోనా సూర్యప్రకాశరావు, కోవూరు వెంకయ్య, తిరువీధుల సాంబయ్య, పడితె గోపాలనాయక్, దాసరి, సత్యం ప్రేమసింగుగారు పరిస్థితి పురోభివృద్ధికొన్ని సూచనలు చేస్తు ప్రసంగించారు. పాములు, బుడబుక్కలజాతులను షెడ్యూల్డుజాతుల జాబితాలో చేర్పించుటకు మద్రాసు ప్రభుత్వము భారతి ప్రభుత్వానికి వ్రాయవలెనని, అన్ని ముఖ్య పట్టణాలలో నివసించే ఎగుకల ఏనాది, మొండి, బండి మున్నగు అడిమవాసులకు నివేశన స్థలాలు యిప్పించాలని, విజయవాడ 19 వ వార్డు భాస్కరరావుపేటలోనివసిస్తున్న 2 వేల పనుకబడినజాతుల కుటుంబాల ఆక్రమణలను సర్వేచేయించి స్వంతపట్టాలు యిప్పించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ సంఘమునకు మేకల కోటయ్యగారిని అధ్యక్షులుగను, పెద్దుల లక్ష్మయ్యగారిని కార్యదర్శిగను 13 మందిని సభ్యులుగను, కార్యవర్గానికి యెన్నుకొన్నారు. (ఒ. వి.)

రేపల్లె తాలూకా యాదవ మహాసభ

విజయవాడ: నవంబరు 2: రేపల్లె తాలూకా యాదవక్షత్రియ సభ శ్రీమైసం శ్రీరాములు అధ్యక్షతిన జరిగింది. కార్యదర్శి సంఘ నివేదిక చదివిన పిమ్మట ఆరాధ్యుల పిచ్చయ్య, అండాల లక్ష్మయ్య, చావలి బసవాజి, మువ్వా రాఘవయ్యగారలు సంఘాభివృద్ధిని గురించి ఉపన్యసించారు. 'గొల్ల' అను పేరును పుస్తకాలలోను, బుర్రకథలలోను, మారికథలలోనూ, నీచముగా వాడకుండునట్లు చూడవలెననని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ప్రభుత్వపు అడవుల లోగొట్టెలను మేపుకొనుటకు అనుమతి యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

నవంబరు 11 న విజయవాడలో జరుగు మహాసభకు ఎక్కువమంది ప్రతినిధులను పంపుటకు నిశ్చయించారు. కార్యదర్శి వందనాలతో సభ ముగిసింది. (ఒ. వి)

కొవ్వూరు పోలవరం తాలూకాల చర్మకారుల సభ

ప్రజాపార్టిని బలపరచుటకు నిర్ణయం

కొవ్వూరు, నవంబరు 2: కొవ్వూరు పోలవరం తాలూకాల చర్మకార సంఘ సర్వసభ్య సమావేశం పెండ్యాల రంగారావుగారి అధ్యక్షతన నిన్న జరిగింది. రెండు తాలూకాల నుండి 180 మంది ప్రతినిధులు వచ్చారు. జిల్లా చర్మకార సంఘ కార్యదర్శి యం. పిలిప్పుసంఘ ప్రధాన ఉద్దేశ్యము జిల్లాలో సంఘ కృషిని వివరించారు. రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి మల్లెపూడి రాజేశ్వరరావు గారు సభను ప్రారంభిస్తూ, కాంగ్రెసు పరిపాలనను విమర్శించి కామన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఎన్నికల ప్రణాళికను విశదపరచారు. తరువాతి క్రియాతులు ఉండవల్లి తాతాబ్బాయి, ఆకుమూరి అప్పిరాజు, రావి గంగరాజు, తెన్నేటి సాంబమూర్తి, గెద్దాడ ఇప్పాకు, కూనపాలెం వెంకన్నగారలు ఉపన్యసించారు. కార్యకర్తలు పల్లేటి జాన్, నూతింగి, యూకోబు, ముప్పిడి, ఆశీర్వాదం గారలు ప్రతినిధులకు సన్మానమిచ్చారు.

చర్మకారులంతా ప్రజాపార్టీని బలపర్చాలని, ప్రభుత్వం సత్వరమే ఆంధ్రరాష్ట్రాన్ని యేర్పాటు చేయాలని కోరుతూ సభలో తీర్మానించారు. కొవ్వూరు తాలూకా సంఘపు కార్యవర్గమునకు అధ్యక్షులు పల్లేటి జాన్, ఉపాధ్యాక్షులు, నూతింగి యూకోబ్, మల్లెపూడి సంసోను కార్యదర్శి ముప్పిడి ఆశీర్వాదం కోశాధికులు రాయదర్ల ప్రకాశం గార్లను, పోలవరం తాలూకా సంఘ కార్యవర్గానికి అధ్యక్షులు దున్నాసుందరరావుకార్యదర్శి తిక్కల అదాముగార్లను ఎన్నుకొన్నారు. (ఒ. వి.)

ట్రియరోగనిర్మూలనం

ప్రజల ఆవశ్యకత

మదరాసు, నవంబరు 4: రాజధాని లోగల పలు క్షయరోగ ఆసుపత్రులలో పని చేయటానికి ప్రవీణులైన వైద్యులు ఎక్కువమంది యిప్పుడు సుబ్బంగా కావాలని ఆరోగ్యమంత్రి శ్రీ కళావెంకట్రావుగారు నిన్న సాయంత్రం ఒకసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ వెంకట్రావుగారు వై. యం. సి. ఏలో క్షయరోగ ముద్రల అమ్మకానికి ఉద్యమం ప్రారంభిస్తూ, ప్రజలు పరిపుష్టిగా ఆరోగ్యకరమైన పరిస్థితులలో నివసిస్తూ రోగాలు రాకుండా చూసుకోటానికి అవసరమైన జ్ఞానమును వారికి కలుగజేయుటకు ఒక స్కీము తలపెట్టితే తప్ప ప్రభుత్వము ప్రజారోగ్యం కాపాడజాలదన్నారు.

క్షయరోగంవంటి అంటువ్యాధులు వ్యాపించకుండా నివారించుటకు అధికారులు చర్యలు తీసుకోడం అవసరం. త్రాగనీరు అపరిశుభ్రంకాకుండా కాపాడటం ముఖ్యంగా జరగాలి. ప్రజలలో క్షయరోగ చాయలను పరీక్షచేయటానికి రేడియోగ్రాఫి యంత్రమును బాగా ఉపయోగించి రోగం ముదరకముందే రోగనివారణకు కడంగవలెనని అన్నారు. పంచవర్ష అభివృద్ధి ప్రణాళికలో క్షయరోగ నియంత్రణకై ఎక్కువ ఆరోగ్యాశ్రమాలను ప్రభుత్వం స్థాపింపదలచి యున్నదని చెప్పారు. మధుర, సెల్లూరు, యింకొకటికొన్ని స్థలాలలో క్షయరోగ ఆసుపత్రులను ప్రభుత్వం తీసుకొని యున్నదని వాటిలో రోగులను చేర్చుటానికి ఏర్పాట్లు జరుగగలవని నుడివారు.

క్షయరోగ నివారణకు బి. సి. జి. టీకాల పద్ధతి బాగా ఉపకరిస్తోందని మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు డా॥ కే. వాసుదేవ రావుగారు చెప్పారు.

క్షయరోగ నివారణోద్యమానికి మదరాసు గవర్నరుగారు రూ 500 విరాళ మొసంగినట్లు సభలో ప్రకటింప బడింది.

మదరాసు గ్రంథాలయాలకు అమెరికన్ గ్రంథాలు

మదరాసు, నవంబరు 3: అమెరికా ప్రచార సంస్థవారు రాబోయే రెండు వారాలలో మదరాసులోగల మూడు గ్రంథాలయాలకు 860 అమెరికన్ గ్రంథాలను బహూకరించారు. అమెరికా ప్రభుత్వం దానం యిచ్చిన గ్రంథాలను మదరాసు ప్రభుత్వం పిల్లల గ్రంథాలయానికి, మదరాసు యూనివర్సిటీ లైబ్రరీకి కన్నిమరా లైబ్రరీకి మదరాసులోని యస్. ఐ. యస్. ఆఫీసు పాల్. పి. షెర్బర్టు నవంబర్, 7, 14 తేదీలలో బహూకరిస్తారు. మదరాసు పిల్లల గ్రంథాలయం 225 పిల్లల పుస్తకాలు, మదరాసు యూనివర్సిటీ లైబ్రరీ 300, కన్నిమారా లైబ్రరీ 300 గ్రంథాలు బడయగలవు. పిల్లల గ్రంథాలయం తిరపుర పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరు శ్రీ డి. యస్. రెడ్డిగారు యూనివర్సిటీ లైబ్రరీ తిరపుర డా॥ లక్ష్మణస్వామి మొదల్యారు, కన్నిమారా లైబ్రరీ తిరపుర శ్రీ కే. గోవిందమీనన్ గారు గ్రంథాలను స్వీకరిస్తారు.

ఓటర్ల జాబితాల ప్రకటన

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలోవున్న ఓటర్ల నికర జాబితా గత 31 న ఒంగోలు సబ్‌కలెక్టరు కార్యాలయంలో ప్రకటించారు.

సుజాతనగర్ పంచాయితీబోర్డు ఎన్నికలు

కొత్తగూడెం, నవంబరు 3: సుజాతనగరం పంచాయతీబోర్డు ఎన్నికలలో, 7 గురు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనారు.

వారు: చాగంటి రంగారావు, సుత్తిబండి సుదర్శనరావు, తుంపూరి అచ్చయ్య (హరిజన), అమృతలూరి బ్రహ్మయ్య, కర్నాటకపు రాజయ్య, చాగంటి భద్రయ్య, లవ్‌డియాఇందా (లంబాడి), ఇంకా రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటికి నవంబర్ 5 న నిన్నకలు జరుగుతాయి. యీ రెండూ కాంగ్రెసే గెలువవచ్చునని తెలుస్తున్నది. (స్వ. వి.)

తిరుత్తని ప్రాథమిక ఉపాధ్యాయ సభ

తిరుత్తని, నవంబరు 2: ఈ పట్టణ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ సంఘ సభ మొన్న చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. నరసింహులు నాయుడుగారి యాజమాన్యమువద్ద జరిగినది. మదరాసు లోకల్ బోర్డులు ఇన్‌స్పెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ సి. కిదిరివేలు మొదలియారు తిరుత్తని రేంజిమ్యూనిసిపాలిటీ సీనియరు జూనియరు ఇన్‌స్పెక్టర్లు పి. యం. సుబ్రహ్మణ్యం పిళ్లై అరుణాచలయ్యగారలు మున్నగు వారు యీసభకు హాజరైనారు.

వివిధపాఠశాలలలోని బాల బాలికలు నృత్యగీతాదిపక్రములు ప్రదర్శించారు. ఆయాపాఠశాలలలో చేతిపని తయారుచేసిన వస్తువులనుకూడ ప్రదర్శించారు. తిరుపరి శ్రీకదిరి వేలు మొదలియారు, జిల్లావిద్యాశాఖాధికారి నరసింహులు నాయుడు (ప్రభృతులు "ఉపాధ్యాయులు" ప్రజలు" అను విషయములను గూర్చి దీర్ఘముగ ఉపన్యసించారు. ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. పోలునాయుడుగారి అభివందనములతో సభముగింపబడినది. స్వ. వి.

క్షయరోగనిర్మూలనం

ప్రజల ఆవశ్యకత

మదరాసు, నవంబరు 4: రాజధాని లోగల పలు క్షయరోగ ఆసుపత్రులలో పని చేయటానికి ప్రవీణులైన వైద్యులు ఎక్కువమంది యిప్పుడు సుబ్బంగా కావాలని ఆరోగ్యమంత్రి శ్రీ కళావెంకట్రావుగారు నిన్న సాయంత్రం

నోటీసు

1950 మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టు అక్టు 47 వ సెక్షన్ క్రింద నోటీసు.

అమంజీకరై బీడిగుడిసెల ఇంప్రూమెంటు స్కీము.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, దిగువ షెడ్యూలులో వివరింపబడిన హద్దులలోనున్న ఏరియాకు మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టీల బోర్డువారు ఒక యింప్రూమెంటు స్కీమును తయారు చేసియున్నారు.

దిగువ డాక్యుమెంట్లతో పాటు స్కీముయొక్క వివరములన్నియు ఆఫీసు వేళలలో (ఉ. 11 గం. నుండి సా. 5 గం. ల వరకు) మద్రాసు, త్యాగరాయనగరు, నం. 60, గోపతి నారాయణస్వామి రోడ్డునందలి బోర్డు ఆఫీసులో ఉచితముగా చూచుకొనవచ్చును.

(a) స్కీముయొక్క డ్రాఫ్టు నక్షాలు.
(b) అభ్యర్థన చేయదలచిన భూమి స్టేటుమెంటు.
(c) జెటర్ మెంటు రుసుము వసూలు చేయదలచిన భూముల స్టేటుమెంటు.
(d) స్కీములో చేరిన ఏరియా పటము.

3. పై 2 వ పేరాలో (a) నుండి (d) వరకుగల అయిటములలో తెలిపిన డాక్యుమెంట్లు రు 2-8-0 లు రొక్కం చెల్లించి బోర్డు చేర్మన్ గారి నుండి పొందవచ్చును. స్కీములో భాగముగా వున్న నం. 2 ప్లానుయొక్క లేఔట్ ప్లాను కాపీలు గూడ ఒక్కొక ప్లానుకు రు. 1—8—0 లు చెల్లించి చేర్మన్ గారి నుండి పొందవచ్చును.

4. స్కీములోనున్న ప్రపోజలుకు ఏవైన వ్రాతమూలకమైన ఆక్షేపణలున్న యెడల 7-1-1952 నేదీలోపుగా బోర్డు చేర్మన్ గారికి తీసుకొనబడును.

షెడ్యూలు.

ఏరియా హద్దులు.

ఉత్తరం, తూర్పు : షెనాయ్ నగర్ లేఔట్ ప్లానింగ్ స్కీము.

దక్షిణం : పూనమల్లి హైరోడ్డు.

పడమర : కూవంనది.

మద్రాసు సిటి ఇంప్రూమెంటు ట్రస్టీల బోర్డువారి తరఫున జారీ చేసి ప్రకటింపబడినది.

ఏ రాఘవరెడ్డి, 1-11-51.
బోర్డు చేర్మన్.
60, జి. ఎస్. రోడ్డు, త్యాగరాయనగరు.

దంత వైద్యులు చెప్పుచున్నారు



1. ఉదయము, రాత్రి సమయములో రెండు నిముషములు కాల్గేట్ టూత్ పౌడరు తో దంతధావన చేయుడు.
2. అన్ని భాగములను అనగా ముందు, లోపల, నమలు ప్రక్కదంతములను యీ మూడు చోటులలోను తోమవలయును.
3. ఎప్పుడు చిగుళ్లకు దూరముగా తోమవలెను.
తేలికగా పాచిని పోగొట్టును. దుర్గంధము లేకుండా హాయిగా నుండును. ఈ సులభపద్ధతివలన పాచిపోవును దంతములనిజముగా శుభ్రపడును. కాల్గేట్ టూత్ పౌడరు హితవైనది. దుర్గంధము లేకుండా హాయిగానుండును.
దంత వైద్యుని సలహా ప్రకారము నేడే దీనిని వాడుడు!
పెద్ద సైజును తీసుకొన్నచో లాభదాయకము. TP/8

క్రీడా రంగం

రోవర్స్ కప్ ఫుట్ బాల్

బొంబాయి, నవంబరు 4: రోవర్స్ కప్ ఫుట్ బాల్ టూర్నమెంటునందు నేటి సాయంకాలం హైదరాబాద్ పోలీసు జట్టునకు, రాజస్థాన్ క్లబ్బు జట్టునకు జరిగిన ఆట 'డ్రా' అయినది. వేరొక ఆటయందు బొంబాయి గోల్ స్పోర్ట్సు క్లబ్బుజట్టు, నాగపూర్ జిల్లా క్లబ్బుజట్టును ఒక గోలు చేసి ఓడించింది.

మద్రాసు ఫుట్ బాల్ లీగ్

మద్రాసు, నవంబరు 5: మద్రాసు ఫుట్ బాల్ లీగ్ నందు నిన్న సాయంకాలం వింకోజట్టు, గ్రాస్ హాపర్సు జట్టును ఒక గోలు చేసి ఓడించినది.

ఢిల్లీ క్రికెటు టెస్టు

ఢిల్లీ, నవంబరు 5: ఎం. సి. సి. జట్టునకు ఇండియా జట్టునకు ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెటు టెస్టు నందు ఇండియా నిన్న సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి మొదటి ఇన్నింగ్సులో 6 వికెట్ల నష్టమునకు 418 పరుగులు చేసింది. మర్చెంట్ 154, పంకజరాయ్ 12, ఉమ్రిగర్ 21, ఘడ్కార్ 3, మన్‌కడ్ 4, రుస్సీ మోడి 7 పరుగులు చేసి అవుటయ్యారు. విజయ హజారే 164 అధికారి 88 పరుగులతో బాటింగ్ చేస్తున్నారు. ఎం. సి. సి. జట్టు మొదటి ఇన్నింగ్సులో 203 పరుగులు చేసింది. నేడు ఆట లేదు. ఈ ఆట రేపు ఎల్లుండి కొనసాగుతుంది.

కర్నూలు న్యూస్పోర్ట్స్ హౌస్ ఆటలపోటీలు

కర్నూలు, నవంబరు 2: ఇక్కడి న్యూస్పోర్ట్సు హౌస్ వారి ఆటలపోటీలలో నిన్న కర్నూలు మునిసిపల్ హైస్కూలు జట్టునకు గూడూరు హైస్కూలు జట్టునకును వాలీబాల్ ఆట జరిగింది. ఇందులో కర్నూలు జటు 15-12, 15-8, పోర్టు తో గెలుపొందింది. పైలు ఆట నేడు జరుగవలసి యున్నది. కాని రేపటికి వాయిదా పడింది. ఈ పైనలు ఆట కర్నూలు మునిసిపల్ హైస్కూలు జట్టునకు కర్నూలు రాయల్సు జట్టునకు జరుగుతుంది.

నర్సారావు పేటలో ఆటల పోటీలు

నర్సారావుపేట, నవంబరు 2: ఇక్కడి పూర్వవిద్యార్థి సంఘం యూనియన్ ఆక్టోబరు 25 నుండి 30 వరకు చెడుగుడు, వాలీబాల్, బాడ్మింటన్, ఆటలపోటీలు జరిగినవి. ఇందు చిలకలూరిపేట-నర్సారావుపేట గుంటూరు వారు పాల్గొన్నారు 30 వ తేదీన పై పందెములలో గెలుపొందిన వారికి డిప్యూటి కలెక్టరు జనాబ్ ఎస్. ఇబ్రహీం సాహెబుగారు బహుమతులు పంచిపెట్టారు. ఆటల నిర్వహణలో సంఘ అధ్యక్షులైన జనాబ్ ఎం. మొహిదీన్ సాహెబ్ గారి కృషి ప్రశంసనీయమైనది. (స్వ. వి)

గుంటూరు ఫుట్ బాల్ పోటీలు

ఈ నెల 8 వ తేదీ 'ఆంధ్రపత్రిక' లోని గుంటూరు ఫుట్ బాల్ పోటీల వార్తలో, ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పొందినవారు టి, జయరాం గారని ప్రచురింపబడింది. ఇది సరికాదని, యీపతికం పొందినవారు డి. త్యాగరాజు గారనీ, డి. సి. జోసెఫ్ గారు వ్రాస్తున్నారు.

రేడియో

నవంబరు 7 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 అంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వలె 1 30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5 30 ఈయుణి అప్పలాచార్యులు వీణ 5-5 దత్తాత్ర పాండురంగరాజు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామసీమ కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కార్యక్రమం 7 30 సంగీత శిక్షణ 7-40 పేటీ వ్యవహారం ఇతరుల మాటమీద నడవటం ప్రసంగం 8 దత్తాత్ర పాండురంగరాజు 8-15 చదలవాడ సుబ్బయ్య నయోలిన్ 9 అంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరిన రికార్డులు 9 30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 జయలక్ష్మి నారాయణన్ వీణ 8 అంగ్లమున వా॥

మ॥ 12 30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1-30 గీతమంజరి 1 40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (రి) 2-10 (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4 30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 ప్రభల నత నారాయణ సారంగి 6 అంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎస్ శె వేద 7 పిలిం సంగీతం (రి) 7-30 ఆంధ్రపత్రికా సమీక్షణం 8 షహనాయ్ (రి) 8-15 ఎస్ బాలసుబ్రహ్మణ్యం 9 అంగ్లమున వా॥ 9-15 అంగ్లమున ప్రసంగం 9-30 (బి) వలె 10.30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (రి) 7-30 (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12 30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీత మాలిక (రి) 1.30 అంగ్లమున వా॥ 1-40 పిలిం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యము విలయ విద్యాంసుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 (ఎ) వలె 6-20 పాయి సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వలె 7 45 పిలిం పరిశీలన స్థానిక అవసరములు ప్రసంగం మాగంటి బాపనీడు 8 విష్ణుమాయ నాటిక 8-30 (ఎ) వలె 9-30 ఎ. శె నాగయ్యనాయుడు వీణపై 10 శాస్త్రీయ సంగీతం (రి) 10-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ నమీక్ష 7-20 శాస్త్రీయ సంగీతం (రి) 7-50 మహమ్మద్ గౌస్ సాదీ 8 అంగ్లమున వా॥ 8 15 ప్రముఖ్యత 8 30 పి నారాయణరావు.

మ॥ 12 30 మహమ్మద్ గౌస్ సాదీ 1 రికార్డులు 1-30 అంగ్లమున వా॥ 1 40 రికార్డులు 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 అంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు 6-20 పి నారాయణరావు 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ 8-15 అంగ్లమున చర్చ 8-30 పి ఎస్. లక్ష్మీనారాయణ్ 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 హిందీ నాటిక 10 పి. నారాయణరావు 10 15 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 5.

బంగారం-వెండి వేటమధ్యాహ్నం 1 గంటకు నవరకు 1-కి ఎడ్వర్డుబొమ్మ పేర్చుటాక్సులోనివి రు 77.6 0 పెట్టాబంగారు తులం 108-14-0 మూసబంగారు 107.4-0 పీమపెంటి తులం 100-8 (రెడి) 186.0-0 వెండి తులం 1-8 1.14.6

వేరుశెనగ : (531 పౌ 1-కి ఎక్సుకోస్టు గిడంగులు మెడిసి - పేర్చుటాక్సులో వసూ)

రు	194-195
రు.	184-185
పీచుపనగనూనె ఎక్సుటెల్లర్ బిలో 3% (500 పౌ.)	రు 386 387
నవంబరు	రు. 388 391
దీపంబరు	385.0-0 387-0-0
టెంకాయ నూనె (37½ కొనుటకు గల రద్దా) ఒకటి- ఎ బ్రాండ్	42 0-9-42-4-0

ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థులు

విచారణలో ఉన్న కొన్ని స్థానాలగూర్చి నిర్ణయం

మద్రాసు, నవంబరు 5. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికలసంఘంవారు కొందరు అభ్యర్థులపైవచ్చిన ఆరోపణలను విచారించినమీదట ఈక్రిందివారే కాంగ్రెసు అభ్యర్థులుగా ఉండాలని నిర్ణయించినటుల తెలుస్తుంది. మద్రాసు అసెంబ్లీ నియోజకవర్గాలు:

హుంజరం - శ్రీ పైడి నరసింహ అప్పారావు.

చోడవరం- శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజు.

తుని-శ్రీ ఎస్. ఆర్. వి.వి. కృష్ణంరాజు.

రాజమహేంద్రవరం-డా॥ కె.ఎల్. నరసింహారావు.

చిత్తూరు-శ్రీ నలగానుపల్లె వెంగల్వరాయ నాయుడు.

జమ్మలమడుగు- శ్రీ తాతిరెడ్డి పుల్లారెడ్డి.

జగ్గయ్యపేట-శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు.

(ప్రజాప్రతినిధి సభకు నెల్లూరుదక్షిణ నియోజకవర్గానికి వంగల్లు కోదండరామరెడ్డిగారిని తొలగించారనీ, వారి స్థానే వేరొకరి పేరును రాష్ట్ర ఎన్నికల సంఘం సిఫార్సు చేయగోరారనీ తెలుస్తున్నది

ప్రజాపార్టీ అభ్యర్థులలో మార్పులు

మద్రాసు, నవంబరు 4: మద్రాసు ప్రభుత్వ సహకారశాఖ ఉద్యోగిగా పనిచెసి విరమించిన ఎస్. రంగస్వామి నాయుడుగారు నిన్న రాత్రి ప్రజాపార్టీలో చేరినట్లున్నూ, వారిని బందరు నియోజకవర్గానికి డా॥ పట్టాభిగారితో ప్రజాప్రతినిధులసభకు పోటి పెట్టడానికి ప్రజాపార్టీవారు నిర్ణయించినట్లున్నూ తెలుస్తోంది. చెరుకువాడ నరసింహంగారిని వేరేస్థానానికి మారుస్తారని తెలుస్తోంది.

(ప్రజాప్రతినిధి సభకు రెవెన్యూ మంత్రి హోలహర్వి సీతారామరెడ్డిగారితో పోటి చెయ్యడానికి ఎస్. నాగప్పగారిని అభ్యర్థిగా ఉంచుతారనీ, నంటు అయ్యర్ గారిని వేరే స్థానానికి మార్చారనీ తెలుస్తోంది.

విజయనగరం ప్రజాపార్టీ అభ్యర్థి

విజయనగరం, నవంబరు 1: విజయనగరంనుంచి డా॥ బి. వి. సంజీవరావుగారు, తమ పేరు కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఆంధ్ర అభ్యర్థుల జాబితాలో ఉన్నందుకు ఆశ్చర్యం వెలిబుచ్చినా, తాము ఏ పార్టీ తరఫున పోటీచేయటం లేదని తెలుపుతున్నారు.

(ప్రజాపార్టీ అభ్యర్థుల జాబితాలో వీరిపేరును చూచి, అంతివరకూ, వీరినీ 30 మంది సహచరులైన యీ విషయం చర్చించారు. ఈ సమావేశంలో సంజీవరావుగారు, తమ ప్రజాపార్టీ టికెట్ కోసం దరఖాస్తు పెట్టలేదని చెప్పారు. భీమునిపట్టణం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికి పోటీ పెట్టమని కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీవారు హామీయిస్తే, డా॥ సంజీవరావుగారు ఆ పార్టీ టికెట్ పై పార్లమెంటుకు పోటీచేయ సుముఖులుగా ఉన్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

శ్రీ కాకుళం కిసాన్ మజ్దూర్ పార్టీ అభ్యర్థులు

శ్రీకాకుళం, నవంబరు 3: శ్రీకాకుళం జిల్లా రైతుకూలీ ప్రజాపార్టీ సభ్యులు కప్పగంతుల సుబ్బారావు కొత్తపల్లి పున్నయ్య, కౌవలి నారాయణగారలు, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఆంధ్ర అభ్యర్థుల జాబితాలో తమ పేర్లున్నందుకు ఆశ్చర్యం వెల్లడిస్తూ. తాము, రైతుకూలీ ప్రజాపార్టీ వారమని, ఆ పార్టీ అభ్యర్థులుగా నే ఎన్నికల్లో పోటీచేస్తున్నామని సంయుక్తంగా ఒక ప్రకటన చేశారు. స్వ. వి.

వ్యవసాయ విద్యావిధాన సంస్కరణ : ఢిల్లీ సమావేశ తీర్మానం

అఖిలభారత విద్యాసంఘ స్థాపనకు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 4: వ్యవసాయ విద్యలో అవసరమైన మార్పులు తీసికొని వచ్చేవిషయం ఆలోచించడానికి యిక్కడ జరిగిన వ్యవసాయ విద్యావేత్తలసభ నేడు పూర్తి అయింది. వ్యవసాయ విద్యవిషయమై సలహా యివ్వడానికి వ్యవసాయ పరిశోధన సంఘంలో అంతర్భాగంగా వ్యవసాయ విద్యాసంఘం ఒకటి వుండాలని సభవారు తీర్మానించారు. భూములను సుక్షేత్రాలుగామార్చే ప్రభుత్వకార్యక్రమప్రాముఖ్యాన్ని సభవారు పునరుద్ఘాటించారు.

మొదటి తాత్కాలిక వ్యవసాయ విద్యాసంఘానికి శ్రీ కే, ఎమ్. మున్షీగారు అధ్యక్షులు: ఈ క్రిందివారు సభ్యులు (1) వ్యవసాయ, పశుచికిత్సా పశుచికిత్సా కళాశాలలుకల విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, లేదా వ్యవసాయశాఖ అధ్యక్షులు, (2) వ్యవసాయ పరిశోధనసంఘ సంయుక్త ఉపాధ్యక్షుడు, (3) వ్యవసాయ పరిశోధనసంస్థ, పశుచికిత్సా పరిశోధన సంస్థ దుగ్ధపరిశోధన సంస్థ, ఆటవిక పరిశోధన సంస్థల డైరెక్టర్లు, (4) వివిధ వ్యవసాయ కళాశాలల ప్రధానాచార్యులు, (5) డా॥ పి. ఎస్. ముఖర్జీ ఎమ్. సి; పా॥ సిద్ధాంతా, ఎచ్. సి. హోమ్సు, (వాల్లు అంశాల విస్తరణ సలహాదారుడు),

(1) ఇతర తీర్మానాలు: వ్యవసాయ, పశుచికిత్సా, ఆటవిక విద్యా విధానాలను మార్చాలి. (2) వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామాలలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో శిక్షణపొందాలి. ఇందుకుగాను వ్యవసాయ విద్యాపాఠ్యక్రమంలో మార్పులుచేయాలి. ఇట్టి శిక్షణ యివ్వడానికి వీలుగా రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రతి వ్యవసాయ కళాశాలకు కొన్ని గ్రామాలు ప్రత్యేకించాలి. (3) ఇకముందు వ్యవసాయ కళాశాలలను, పాఠశాలలను గ్రామసీమలలో స్థాపించాలి. (4) భారతదేశంలో వ్యవసాయ పరిశోధనచేసే ప్రొఫెసర్లను, విద్యార్థులను అమెరికా మున్నగు దేశాలకు పంపాలి. అమెరికా మున్నగు దేశాలపరిశోధనలనుమనదేశంరప్పించాలి.

లార్డు బాయిడ్ ఆరగారు సభలో ఉపన్యసిస్తూ ప్రభుత్వంవారి 'భూమిసేన' పథకం ప్రశస్తమైందన్నారు.

అధ్యక్షుని అంతోపన్యాసం

శ్రీ మున్షీ సభను సమాప్తంచేస్తూ దేశరక్షణ తరువాతి అతిముఖ్యమైన సమస్య ఆధిక ఆహారోత్పత్తి యనీ, దేశమంతా ఉత్సాహంతో చేపట్టినప్పుడే ఈ అధిక ఆహారోత్పత్తి ఉద్యమం సెరవేరుతుందని అన్నారు.

శ్రీ కె. యం. మున్షీ సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 2: "పంట భూములను సుక్షేత్రాలుగా మార్చే కార్యక్రమం ఫలప్రదం కావాలంటే ఆపనిని కొనసాగించే వారు జ్ఞాన సంపన్నులుగాను, సమర్థులుగాను, సంఘటన శక్తి కలవారుగాను వుండాలి. వ్యవసాయాధికారులను వర్కర్లను ఇట్టివారినిగా తయారు చేసినప్పుడే, విద్యార్థికులకు వ్యవసాయములో అభిరుచి కలిగించినప్పుడే భారతి కర్షకుల మనస్తత్వమును పూర్తిగా మార్చివేసినప్పుడే వ్యవసాయాభివృద్ధి కార్యక్రమము సెరవేరుతుంది' అని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మున్షీ వ్యవసాయ విద్యా పునర్నిర్మాణమును గూర్చి ఆలోచించడానికి చేసిన ఇక్కడి ప్రారంభమైన సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీ మున్షీ ఇంకా ఇలా ఉపన్యసించారు: "భారత దేశానికి 510 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరం. మనం ఇప్పుడు పండిస్తున్నది 450 లక్షల జన్నులు. మన జనాభా సంవత్సరానికి 40 లక్షల చొప్పున పెరుగుతున్నది. 1961 సం॥ములో మనకు 560 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరమవుతాయి. 5 సంవత్సరాల్లో 72 లక్షల టన్నుల ధాన్యాలు అధికంగా పండుతాయని ప్లానింగ్ కమిషను మనాయిదా ఆశిస్తున్నది. ఇప్పుడు దేశంలో వున్న ఆహార ధాన్యాలలో చాలాభాగం పిలువ చేసేందుకు పరియోన సౌకర్యాలు లేక బోషకంవల, తెగుళ్లవల్ల, కోతులు, పన్నుమృగాలు, దుబారాలవల్ల నష్టమవుతున్నవి.

రెండవది, దేశంలో సాగుక్రిందికి రాదగిన 40 కోట్ల ఎకరాల్లో 100 కి 61 భాగములో పంటలు పండుతున్నది. 100 కి 16 వంతులు బంజరుగావున్నవి. 23 వంతులు సాగుచేయదగినదే అయినా యిప్పుడు వృధాగా పోతున్నది. సాగుచేయదగిన మిత్తం భూమిలో 12 కోట్ల 30 లక్షల ఎకరాలు హరించుకొని పోతున్నది లేదా పాత వ్యవసాయ పద్ధతులవల్ల నిస్సారమైపోతున్నది. 4 కోట్ల 80 లక్షల ఎకరాలకు మాత్రమే నీటివసతు ఉంది. తిక్కిన భూమి వానపై ఆధారపడి వున్నది.

దేశానికి 44 కోట్ల ఘనపదముల నీరు అవసరమైవుండి కృత్రిమ ఇరిగేషను వల్ల 7 కోట్ల 60 లక్షల ఘనపదముల నీరుమాత్రమే సప్లయి చేస్తున్నాము. పది పంచవర్షాల్లో మనం మన హైడ్రో-ఎలెక్ట్రిక్ స్కీములను పూర్తిచేసినప్పుడు మనకు 1961 సం॥ములో కొవలసివుండు 48 కోట్ల 90 లక్షల ఘనపదముల నీటిలో 17 కోట్ల 60 లక్షల ఘనపదముల నీరు లభిస్తుంది.

ఇతరదేశాల్లో ఎకరానికి పండే గోధుమ, బియ్యపు పంటలకంటె మన దేశంలో ఎకరానికి పండే పంటలు చాలా తిక్కువ. కనుక భూముల స్వరూప స్వభావాలను సంపూర్ణంగా మార్చివేసే కార్యక్రమంవల్ల నె మనం అభివృద్ధి కొగలము.

కార్యక్రమాన్ని అమలుచేసే మార్గాలు

ఈ కార్యక్రమం సెరవేరాలంటే దానిని కొనసాగించేవారు జ్ఞానసంపన్నులు గాను, సమర్థులుగాను, సంఘటన శక్తి కలవారుగాను వుండాలి. జ్ఞానాన్ని ఉపయోగించే మార్గాలు సరియైనవిగా వుండాలి. అన్నిటికంటె యొక్కటైనది వ్యవసాయ కార్యక్రమమును ఉత్సాహంతో కొనసాగించడం అత్యంత పవిత్రమైన దేశసేవ అనేభావం ప్రజలందరినీ ఆవేశించాలి.

మొదటిది ఉత్సాహవంతులగు వ్యవసాయాధికారులు, వర్కర్లు మనకు కావాలి. ఇప్పటున్న అధికారులు, వ్యవసాయ శాస్త్రములో పట్టాలు పుచ్చుకొన్నవారు అధికార గర్వంకల వారు గ్రామాల సామాజికాయక కార్యకలాపాల్లో వారు కలవరు. పేరుగా వుంటారు. రయితులతో వ్యవహరించడంలో వారికి అనుభవంశూన్యం. వ్యవసాయసమస్యలలో వారిదృక్పథం మార్చడం ఎలా? సహకార సంస్థపై ఉత్పత్తిసాగించడంలో వారికి ఉత్సాహం కలిగించడం ఎలా? అ వేదిప్రస్తుత సమస్య.

రెండవది, పట్టణంలో పెరిగిన మన విద్యావిధికులకు వ్యవసాయ మంటే ఏమిటో తెలియదు. వ్యవసాయ కార్యకలాపాలు గౌరవ విహీనములైన వనులని వారి భావన. ఈ కారణంచేత దేశమువందలి మహామేధావులసేవ వ్యవసాయానికి కాకుండా పోయింది.

మూడవది, మన వ్యవసాయకులు, పిరు పరంపరానుగతంగా వచ్చిన పాతి పద్ధతులను పట్టుకొని వేళ్లాడే వారు. వారసత్వపు చట్టాలవల్ల భూములు నానాటికి చిన్నఖండా లైపోతున్నవి. కనుక తగినంత సాధనసంపత్తి లేని వ్యవసాయవర్కర్లు పిరి మనస్తత్వాన్ని మార్చజాలకుండా వున్నారు. కనుక యిప్పుడు ముఖ్యమైనది సాధనసంపత్తి పూర్తిగావున్న వ్యవసాయ వర్కర్లను తయారుచేయడం. (2) విద్యాధికులకు వ్యవసాయంలో ఆభిమానం కలిగించడం. (3) మన రయితుల మనస్తత్వమును మార్చడం.

ఇది కేవలము వ్యవసాయక సమస్య మాత్రమే కాదు. మనస్తత్వానికి సంబంధించింది, కనుక విద్యావిషయకమైనది గూడాను. వ్యవసాయమే మనకు తారకమనే భావాన్ని యావన్మంది ప్రజలకు కలిగించినప్పుడే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

ప్రతిక్రియలు

వ్యవసాయ పట్టభద్రులను ఆఫీసరు పదవికి తయారు చేయగూడదు. ఖుంచి శిక్షణ కల కర్షకుణ్ణిగా, భూమిలో దిగి వ్యవసాయ కార్యకలాపాలన్నీ నిర్వర్తించేవాణ్ణిగా తయారు చేయాలి. మన కళాశాలల కోర్సులలో మార్పు జరగాలి వ్యవసాయ విస్తర్ణ కార్యకలాపాల్లో వారికి బోధచేయడం మాత్రమేగాక వారికి ఆ పనులన్నీ నేర్పాలి. టరమ్‌లో కొంతకాలము వారిచేత భూమిలో పని చేయించాలి. ప్రధాన సిద్ధాంతాలను నేర్పడం మాత్రమేగాక వాటిని ఆచరణలో పెట్టడం నేర్పాలి వ్యవసాయ పరిజ్ఞానము గ్రామ జీవితము వంతరిసేని అవసరించాలి. గ్రామ జీవితము నందలి వివిధ సమస్యలు పరస్పర సంబంధం కలవనే విషయాన్ని గ్రహించకపోవడం వల్లనే మన వ్యవసాయ శాఖలు గ్రామ జీవితి ప్రమాణాలను హెచ్చించ జాలక పోయినవి.

గనుక గ్రామ సమస్యల విషయమై ఏకీకృతమైన దృష్టి కలుగ జేయడమే మన వ్యవసాయ కళాశాలల లక్ష్యంగా వుండాలి. ఈ లక్ష్యంతో పాఠ్యక్రమం తయారు జేయాలి. ఇంతేగాక ప్రతి వ్యవసాయ కళాశాల తమప్రాంతాల్లో గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని లేక వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా కొనసాగించాలి. దాదాపు 10 గ్రామాలను ఎంచుకొని వారిపని సాగించాలి ఇట్లా చేస్తే ప్రొఫెసర్లకు, విద్యార్థులకు గ్రామ సమస్యలతో నిత్య సంబంధం యేర్పడుతుంది.

రెండవది వ్యవసాయ విద్య దేశావసరాలకు తగినట్టిదిగా ఉండేటట్లు చేయడానికి ఒక వ్యవసాయ విద్యా సంఘాన్ని యేర్పరచాలి. గత సంవత్సరం వ్యవసాయ విద్య కూడా దేశావసరాలకు సంబంధం లేకుండా జరుగుచుండెను. ఇప్పుడు దానిని దేశావసరాలకు తగినదిగా చేశారు. వ్యవసాయ సంఘము (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరు) యిప్పుడు యీ కర్తవ్యభారతి సంస్థ అయింది. వ్యవసాయ విద్యను దేశావసరాలకు తగినదానినిగాచేసి, వ్యవసాయాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడానికి ఈ సంస్థ కృషి చేస్తుంది. మూడవది వ్యవసాయంలో విద్యావంతులగు స్త్రీ పురుషులకు శ్రద్ధాసక్తులు కలిగించడం. ప్రాథమిక పాఠశాలల్లో, సెకండరీ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రతి విద్యార్థికి వ్యవసాయంలో పరిజ్ఞానం కలిగించినప్పుడే ప్రజలందరికీ వ్యవసాయంలో శ్రద్ధాసక్తులు కలుగుతవి. ప్రతివిద్యార్థి వ్యవసాయంలోను పశుపోషణలోను వృక్షాలను పెంచడములోను కొంత జ్ఞానము కలుగజేయాలి. సెలవులలో విద్యార్థులకు వ్యవసాయ పునర్నిర్మాణ కార్యక్రమంలో శిక్షణ యివ్వాలి. దీన్ని ఎలా సాధించాలి? అనే విషయమై నేను చాలాకాలంగా ఆలోచిస్తున్నాను. దీనికి సమాధానం సులభి మే. వ్యవసాయ విస్తరణ కార్యకలాపాలకు విద్యావంతులగు స్త్రీ పురుషులతోకూడిన ఒక సంస్థ వుండాలి. ఇతర దేశాలవలె మనము జీతాలిచ్చి ఒక పెద్ద కర్షకసేనను భరించజాలము. విద్యావిధానంలో వ్యవసాయ విద్య బోధించి పట్టభద్రుడయ్యేసరికి వ్యవసాయ పరిజ్ఞానం బాగా కలిగేటట్టు చేయడమొక్కటే మనకు మార్గము.

కర్షకసేన స్థాపన విషయమై నేను చేసిన సూచనను అక్కడక్కడ కొన్ని పాఠశాలలు, కళాశాలలు ఆచరణలో పెట్టుతున్నవి. కొన్ని గ్రామాల్లో భూములను సుక్షేత్రాలుగా మార్చడం విద్యార్థులకు వేర్పేందుకు ప్రణాళికలతోకూడిన సంస్థ నొకదానిని యేర్పరుప దలుస్తున్నాము. పిన్నవయస్సులోనే విద్యార్థులకు యిట్టి శిక్షణము యివ్వడంవల్ల 'భూమిసేనకు' అనుబంధమైనశాఖ ఒకటి యేర్పడుతుంది. వ్యవసాయాభివృద్ధిలో అందరికీ ఉత్సాహం కలుగుతుంది.

ఇది చాలా కష్టసాధ్యమైన పని ఐనప్పటికి మన జాతీయ జీవితానికి ఇది యెంతో ముఖ్యమైనదనీ గ్రహించితే వ్యవసాయ విద్యాసంఘం ఈ సమస్యనంతా సమగ్రంగా పరిశీలించి అవసరమైన చర్చలు తీసుకొంటుంది.

మౌలానా అజాద్ ఉద్బోధ

విద్యాశాఖమంత్రి మౌలానా అజాద్ ఉపన్యసిస్తూ పాఠశాలా విద్యను వ్యవసాయ వాసనాపూరితం చేయాలని, వ్యవసాయ కళాశాలలు తమ విద్యార్థులను క్షేత్రాల్లో పనిచేయించాలని నుడివారు.

ధాతువర్ధని

ఉక్కిసత్తువునకు ప్రత్యేకమైనది. కాళ్లు నొప్పులు, బలహీనత, గుండెదడ, మేహములు, విక్కొక, అతిమూత్రం మొ॥ బాధించి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంభోగశక్తినిచ్చును పీసా రు 4-12. వీ పి. రు. 0-14-0

వైద్య దూబగుంట సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(లక్ష్మీ టాకీసు వద్ద)

మీబిడ్డజబ్బుగానుండి అవస్థపడుచున్న యెడల బి. సి పి. డబ్లియు

గ్రైప్ మిక్శ